Sweken Solutions
WE ARE HIRING !!
POWER BI SPECIALIST
DATA ANALYST
INTERESTED CANDITATES PLEASE SEND YOUR RESUME TO
MAIL: careers@sweken.com
PH: 9100986585

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారం

ఈ రోజు నుంచి 20 సంవత్సరాల తర్వాత.. నువ్వు చేసిన పనుల గురించి కాకుండా.. చేయలేని పనుల గురించి ఆలోచించి బాధపడతావు. అందుకే నచ్చినవన్నీ ఎప్పటికప్పుడు చేసేయాలి
-మార్క్ ట్వెయిన్

RNI No.52722/90 సంపుటి : 35 సంచిక : 145 విశాఖపట్నం, 19 మార్చి 2025 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

పురుషులకూ పాడుపు సంఘాలు

విజయవాడ, విశాఖలో 818 గ్రూపులు

వార్త 2వ పేజీలో



ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఫొటో సెషన్

అమరావతి, (విశాఖ సమాచారమ్):- ఏపీ అసెంబ్లీ ఆవరణలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఫొటో సెషన్ నిర్వహించారు. మొదటి వరుసలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, మంత్రులు పాల్గొన్నారు. సీనియారిటీ ప్రకారం ఎమ్మెల్యేలు 2, 3, 4 వరుసల్లో కూర్చున్నారు. అనంతరం ఎమ్మెల్సీల ఫొటో సెషన్ జరిగింది.

పవన్‌ను పలకరించిన బొత్స

అసెంబ్లీ వద్ద డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌ను మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ పలకరించారు. ఎమ్మెల్యేలు ఫొటో సెషన్‌ను ముగించుకుని వెళ్తున్న సమయంలో వైసీపీ ఎమ్మెల్సీలు ఎదురొచ్చారు. ఈ క్రమంలో పవన్‌ను 'ఎలా ఉన్నారు.. బాగున్నారా..' అని బొత్స పలకరించారు. ఈ సందర్భంగా నేతలిద్దరూ కరచాలనం చేసుకున్నారు.

కొన్ని గంటల్లో సునీతా విలియమ్స్ 'ల్యాండ్'

అంతరిక్ష కేంద్రాన్ని వీడిన క్రూ డ్రాగన్ వ్యోమనౌక



ఇంటర్నెట్ డెస్క్: దాదాపు 9 నెలల పాటు అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుపోయిన భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్ (59), మరో వ్యోమగామి బుచ్ విల్మోర్ ఎట్టకేలకు భూమ్మీదకు రానున్నారు. వీరి తిరుగు ప్రయాణం ప్రారంభమైంది. వ్యోమగాములను భూమ్మీదకు తీసుకొచ్చేందుకు అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన స్పేస్‌ఎక్స్ క్రూ డ్రాగన్‌లోకి వీరు చేరుకున్నారు. అనంతరం ఈ వ్యోమనౌక అంతరిక్ష కేంద్రం నుంచి విడిపోయి పుడమికి తిరిగి బయల్దేరింది.

స్పేస్‌ఎక్స్ క్రూ డ్రాగన్ ఐఎస్ఎస్‌ను వీడే అన్‌డాకింగ్ దృశ్యాలను అమెరికా అంతరిక్ష కేంద్రం నాసా ప్రత్యక్ష ప్రసారం చేసింది. ఈ ప్రక్రియనంతా నాసా కేంద్రంలోని శాస్త్రవేత్తలు సునిశితంగా గమనిస్తున్నారు. ఐఎస్ఎస్ నుంచి విడిపోయిన ఈ వ్యోమనౌక కక్ష్యలో తిరుగుతోంది. అంతకుముందు హ్యాచ్ మూసివేత ప్రక్రియను విజయవంతంగా నిర్వహించారు. తిరుగుప్రయాణం కోసం వ్యోమగాములు తమ వస్తువులను

(మిగతా 2లో)

జీవీఎంసీలో పెరిగిన కూటమి బలం

- కదులుతున్న వైసీపీ విశాఖ మేయర్ పీఠం
- నాలుగేళ్లు పూర్తవడంతో అవిశ్వాసానికి రంగం సిద్ధం
- వైసీపీనుంచి తాజాగా మరింత మంది కార్పొరేటర్లు టీడీపీలో చేరిక
- మేయర్ మార్పుపై విజయవాడలో సీఎంతో చర్చించిన టీడీపీ ఎమ్మెల్యేలు
- నేడో.. రేపో జిల్లా కలెక్టర్‌కు నోటీసు ఇచ్చే అవకాశం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ)లో రాజకీయం వేడెక్కింది. అనూహ్యంగా కూటమి బలం పెరగడంతో వైసీపీ చేతిలో ఉన్న మేయర్ పీఠం కదులుతోంది. తాజాగా వైసీపీ చెందిన 9 మంది కార్పొ రేటర్లు మంగళవారం టీడీపీ అధి ష్ఠానాన్ని కలిసి ఆ పార్టీలో చేరి నట్లు తెలిసింది. ఇప్పటికే 12 మంది వైసీపీ కార్పొరేటర్లు కూట మి చెంతకు చేరగా, మరికొందరు ఇప్పుడు జెడ్ కొట్టారు. దీంతో తిరుగులేని అధిపత్యాన్ని కూటమి దక్కించుకున్నట్లే. అమరావతికి వెళ్లిన కార్పొరేటర్లలో చల్లా రజని, గేదెల లావణ్య, కెల్ల సునీత, భూపతిరాజు సుజాత, ముర్రు వాడితో పాటు మరో నలుగురు కార్పొరేటర్లున్నట్లు తెలిసింది. జనసేనలోకి వెళ్లడానికి మరో ముగ్గురు సిద్ధంగా ఉన్నట్లు తెలిసింది. 75కు చేరిన

(మిగతా 2లో)

ఏపీలో విదేశీ వర్సిటీల క్యాంపస్‌లు

-మంత్రి లోకేశ్

అమరావతి, (విశాఖ సమాచారమ్):- విద్యకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి నారా

(మిగతా 2లో)

ప్రజాస్వామ్య దేశంలో పోలీసు రాజ్యం వద్దు

- సుప్రీంకోర్టు హితవు

దిల్లీ: ట్రయిల్ కోర్టుల తీరుపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. చాలా సాధారణ కేసుల్లో దర్యాప్తు పూర్తయినప్పటికీ బెయిల్ పిటిషన్లను తిరస్కరించడాన్ని అత్యున్నత న్యాయస్థానం తప్పు బట్టింది. ప్రజాస్వామ్య దేశం పోలీసుల రాజ్యంలా పని చేయకూడదని హితవు పలికింది. ఒక చిన్న కేసులో బెయిల్ కోసం దాఖలైన పిటిషన్ విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది.

"ఒక ప్రజాస్వామ్య దేశం పోలీసుల రాజ్యంలా పని చేయకూడదు. ఇక్కడ నిజాలతో సంబంధం లేకుండా చట్టం అమలుచేసే సంస్థలు కొందరు వ్యక్తులను నిర్బంధించేందుకు ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తారు. అలా చేయడం ఆమోదయోగ్యం కాదు. రెండు దశాబ్దాల క్రితం.. చిన్న కేసుల్లో బెయిల్ పిటిషన్లు హైకోర్టు, సుప్రీంకోర్టులకు చాలా అరుదుగా వచ్చేవి. ట్రయిల్ కోర్టు స్థాయిలో పరిష్కారం కావాల్సిన కేసులకు సంబంధించి బెయిల్ పిటిషన్ విషయంలో అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇవ్వడమనేది దిగ్భ్రాంతి కలిగిస్తోంది. అనవసరంగా వ్యవస్థపై భారం పడుతోంది" అని జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది.

ఒక చిన్న కేసులో రెండేళ్లకు పైగా కస్టడీలో ఉన్న నిందితుడికి

(మిగతా 2లో)

వయోవృద్ధులకు వరం టైమ్ బ్యాంక్ కాన్సెప్ట్

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- రాజస్థాన్‌కు చెందిన పి.సి.జైన్, అతని బృందం అభివృద్ధి చేసిన టైమ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కాన్సెప్ట్ అనే కొత్త భావన ద్వారా వయోవృద్ధులకు ఒంటరితనం పోతుందని, అవసరమైన సమయంలో తోడు దొరుకుతుందని, సాంత్వన లభిస్తుందని, సహాయకులు అందగా నిలుస్తారని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. వయో వృద్ధుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం విభిన్న రీతిలో కృషి చేస్తోందని, దానిలో భాగంగానే టైమ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనే సంస్థతో ఒప్పందం కుదుర్చుకొని వృద్ధులకు అండగా నిలిచేందుకు చర్యలు తీసుకుందని గుర్తు చేశారు. టైమ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - విభిన్న ప్రభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం పెన్షనర్స్ అసోసియేషన్ భవన్ లో జరిగిన ప్రత్యేక సెమినార్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని వృద్ధుల సంక్షేమం, ఇతర సేవల గురించి మాట్లాడారు.

ఒకప్పుడు ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉండటంతో సీనియర్ సిటిజన్లకు ఒంటరితనం అనే భావన ఉండేది కాదని,

(మిగతా 2లో)

బలోచ్ వేర్పాటువాదుల అణచివేతకు చైనా బలగాలు?

ఇంటర్నెట్‌డెస్క్: తమ బలగాలను పాకిస్థాన్‌లో మోహరించేందుకు వీలుగా చైనా పావులు కదుపుతోంది. పాకిస్థాన్‌లో బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ దాడులు పెరుగుతున్న వేళ చైనా కీలక చర్యలు చేపట్టనట్లు తెలుస్తోంది. బీజింగ్‌కు చెందిన ప్రైవేటు భద్రతా దళాలను పాక్‌కు మద్దతుగా మోహరించాలన్నది దీని సారాంశం. ఇటీవల సీపెక్ ప్రాజెక్టులోని వర్కర్లను, ఇంజినీర్లను కాపాడేందుకు తమ దేశానికి చెందిన ప్రైవేటు భద్రతా బృందాలు, మిలిటరీ సిబ్బందిని నియమించేందుకు వీలుగా ఓ ఒప్పందంపై సంతకం చేసింది. దీని కింద డెల్టా సెక్యూరిటీ ప్రొటెక్టివ్ గ్రూప్, చైనా ఓవర్సీస్ సెక్యూరిటీ గ్రూప్,

(మిగతా 2లో)

గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు

330 మంది మృతి

ఇంటర్నెట్‌డెస్క్: గాజాపై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగతోంది. మృతుల్లో అత్యధికం మహిళలు, చిన్నారులే ఉన్నట్లు తెలుస్తోంది. ఇజ్రాయెల్- హమాస్ ల మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమవడంతో పశ్చిమాసియా మళ్లీ రణరంగంగా మారింది. ఓవైపు కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగింపుపై చర్చలకు సిద్ధమవుతుండగా.. గాజాపై బెల్‌అవీవ్ వైమానిక దాడులతో విరుచుకుపడింది. సోమవారం రాత్రి నుంచి పలు ప్రాంతాల్లో జరిపిన ఈ భీకర దాడుల్లో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఇప్పటివరకు కనీసం 330 మంది మృతిచెందినట్లు గాజా సివిల్ డిఫెన్స్ ఏజెన్సీ వెల్లడించింది.

మృతుల్లో అత్యధికంగా మహిళలు, చిన్నారులే ఉన్నట్లు ఏజెన్సీ పేర్కొంది. ఈ దాడుల కారణంగా మరో 150 మందికి పైగా గాయపడినట్లు తెలిపింది. ఖాన్ యూనిస్, రఫా, ఉత్తర గాజా, గాజా సిటీ ప్రాంతాల్లో ఈ వైమానిక దాడులు చోటుచేసుకున్నాయి. గాజా స్ట్రిప్‌లో జరిగిన దాడుల్లో హమాస్ పోలీస్, ఇంటర్నల్ సెక్యూరిటీ సర్వీసెస్ హెడ్ మహ్మద్ అబు వత్ఫా కూడా మరణించినట్లు తెలిసింది.

ఒప్పందాన్ని అంగీకరించకపోవడం వల్లే..

దాడుల నేపథ్యంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కీలక ప్రకటన చేశారు. కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగింపునకు హమాస్ అంగీకరించని కారణంగానే దాడులకు ఆదేశించినట్లు తెలిపారు. 'మా బందీలను విడుదల చేయడానికి హమాస్ పదేపదే నిరాకరిస్తోంది. అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్‌కాఫ్ ప్రతిపాదించిన కాల్పుల ఒప్పందం కొనసాగింపును తిరస్కరించింది. ఈనేపథ్యంలోనే దాడులకు ఆదేశించాం. యుద్ధం లక్ష్యాలను సాధించడానికి గాజాలోని హమాస్ స్థావరాలే లక్ష్యంగా ఐడీఎఫ్ దాడులు చేస్తోంది' అని ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇజ్రాయెల్ ఇప్పటినుంచి హమాస్‌కు

(మిగతా 2లో)

మోదీ, ట్రంప్ శాంతిని కాంక్షించే నేతలు

- యూఎస్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసీ గబ్బార్డ్

దిల్లీ, (విశాఖ సమాచారమ్):- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మారిదిగానే భారత ప్రధాని మోదీ కూడా శాంతికి కట్టుబడి ఉన్నారని యూఎస్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసీ గబ్బార్డ్ తెలిపారు. అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'అమెరికాకు తొలి ప్రాధాన్యం' విధానాన్ని కేవలం యూఎస్ మాత్రమే ఎదగాలనే ఉద్దేశంగా అపార్థం చేసుకోవద్దని ఆ దేశ ఇంటెలిజెన్స్

(మిగతా 2లో)

తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు

పిటిషనర్‌కు రూ.కోటి జరిమానా

హైదరాబాద్, (విశాఖ సమాచారమ్):- తెలంగాణ హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ నగేశ్ భీమపాక సంచలన తీర్పు వెలువరించారు. ఉన్నత న్యాయస్థానాన్ని తప్పుదోవ పట్టించిన పిటిషనర్‌కు రూ.కోటి జరిమానా విధించారు. హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న విషయాన్ని దాచి.. వేరే బెంచ్ వద్ద పిటిషన్ వేసి ఆర్డర్ తీసుకోవడంపై న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నత న్యాయస్థానాన్ని తప్పుదోవ పట్టించేలా రిట్ పిటి షన్లు వేయటంపై జస్టిస్ నగేశ్ భీమపాక సీరియస్ అయ్యారు. ఈ తీర్పుతో ఆక్రమ మార్గాలలో విలువైన ప్రభుత్వ భూములను హస్తగతం చేసుకోవాలనే యత్నానికి హైకోర్టు చెక్ పెట్టినట్లయింది. ఇది అత్యంత భారీ జరిమానాగా న్యాయవాద వర్గాలో చర్చ జరుగుతోంది.

సునీతా విలియమ్స్‌కు ప్రధాని మోదీ లేఖ



భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్ కొన్ని నెలల ఎదురుచూపుల తర్వాత పుడమికి తిరిగి వస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్పందించారు. "మిమ్మల్ని భారత్‌లో చూసేందుకు ఎదురుచూస్తున్నాం" అని సునీతకు లేఖ రాశారు. సునీతా విలియమ్స్, వ్యోమగామి బుచ్ విల్మోర్, మరో ఇద్దరు ఆస్ట్రోనాట్‌లతో కలిసి వారు బుధవారం తెల్లవారుజామున 3.27 గంటలకు (భారత కాలమానం ప్రకారం) పుడమికి చేరుకుంటారని అమెరికా అంతరిక్ష సంస్థ-నాసా ప్రకటించిన విషయం తెలిసిందే.

కృష్ణా ప్రాజెక్టులు కేఆర్‌ఎంబీకి అప్పగించాలి

కేంద్రం నోటిఫికేషన్‌పై సుప్రీంలో విచారణ

దిల్లీ: కృష్ణానది ప్రాజెక్టులను కేఆర్‌ఎంబీకి అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. 2021లో కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్‌ను తెలంగాణ ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానంలో సవాల్ చేసింది. మరోవైపు అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ తెలంగాణ నీటిని వాడుకుంటోందని ఏపీ ప్రభుత్వం సైతం సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసింది. తెలంగాణ జారీ చేసిన జీవోను రద్దు చేయాలని పిటిషన్‌లో ఏపీ కోరింది.

ఈ మేరకు ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. కేంద్రం ఇచ్చిన పిటిషన్‌పై స్టే ఇవ్వాలని తెలంగాణ మరో పిటిషన్ వేసింది. స్టే ఇవ్వాలని తెలంగాణ వేసిన రిట్ పిటిషన్లపై 2 వారాల్లో కౌంటర్ వేయాలని కేంద్రం, ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఇరు ప్రభుత్వాలు కౌంటర్ దాఖలు చేసిన వారం రోజుల్లో రిజాయిండర్ ఫైల్ చేయాలని జస్టిస్ అభయ్ ఒకా, జస్టిస్ ఉజ్జల్ భుయన్‌ల ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

(మొదటి పేజీ తరువాయిలు)

కొన్ని గంటల్లో సునీతా విలియమ్స్, 'ల్యాండ్'

ప్యాక్ చేసుకుని క్రూ డ్రాగన్ వ్యోమనౌకలో కూర్చున్నారు. భూమ్మీదకు వచ్చే ముందు ఐఎస్ఎస్‌లో వ్యోమగాములంతా ఫొటోలు తీసుకుంటూ సందడి చేశారు.

భారత కాలమానం ప్రకారం మంగళవారం ఉదయం 8.15 గంటలకు హ్యాచ్ మూసివేత ప్రక్రియ జరిగింది. ఇది పూర్తయిన తర్వాత ఉదయం 10.15 గంటలకు అన్‌డాకింగ్ ప్రక్రియ మొదలైంది. ఇందులో భాగంగా క్రూ డ్రాగన్ వ్యోమనౌక అంతరిక్ష కేంద్రం నుంచి విడిపోయింది. ఇక, భూవాతావరణంలోకి పునఃప్రవేశం కోసం ఇంజన్ల ప్రజ్వలనను బుధవారం తెల్లవారుజామున 2.41 గంటలకు చేపట్టనున్నారు. దాదాపు సంలఖ్నె నిమిషాల తర్వాత తెల్లవారుజామున 3.27 గంటలకు ఈ వ్యోమనౌక ఫ్లోరిడా తీరంలోని సముద్ర జలాల్లో దిగుతుంది. సహాయ బృందాలు రంగంలోకి దిగి.. క్రూ డ్రాగన్‌ను వెలికితీస్తాయి.

సునీతా విలియమ్స్, విల్మోర్‌తో పాటు మరో ఇద్దరు వ్యోమగాములు పుడమిని చేరుకుంటారు. 2024 జూన్ 5న ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక 'స్టార్‌లైనర్'లో సునీత, విల్మోర్‌లు ఐఎస్ఎస్‌కు చేరుకున్నారు. ప్రణాళిక ప్రకారం వీరు వారం రోజులకే భూమిని చేరుకోవాల్సి ఉంది. అయితే, స్టార్‌లైనర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వ్యోమగాములు లేకుండానే అది భూమికి తిరిగొచ్చింది. నాటినుంచి సునీత, విల్మోర్‌లు ఐఎస్ఎస్‌లోనే చిక్కుకుపోయారు.

జీవీఎంసీలో పెరిగిన కూటమి బలం

బలం 98 కార్పొరేటర్ స్థానాలున్న విశాఖ నగర పాలక సంస్థలో ప్రస్తుతం 97 మంది ఉన్నారు. వంశీకృష్ణ ఎమ్మెల్యేగా ఎన్నికైన స్థానం ఖాళీగా ఉంది. గత ఎన్నికల్లో టీడీపీ తరఫున 29 మంది కార్పొరేటర్లు గెలిచారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత వైసీపీ కార్పొరేటర్లు 11 మంది నేరుగా టీడీపీలో చేరారు. జనసేనకు ముగ్గురు కార్పొరేటర్లుండగా, వైసీపీ, స్వతంత్రులుగా గెలిచిన ఏడుగురు జనసేనలో చేరారు. బీజేపీ తరఫున ఒక కార్పొరేటర్ గెలుపొందగా, ఇటీవల వైసీపీ నుంచి మరొకరు చేరారు. దీంతో కూటమి బలం 52కు చేరింది. తాజాగా మరో తొమ్మిది మంది కార్పొరేటర్లు టీడీపీలో చేరినట్లు తెలిసింది. వారితో పాటు విశాఖపట్నం, అనకాపల్లిలో కూటమి తరఫున ఎమ్మెల్యేలు 8 మంది, ఇద్దరు ఎంపీలు, ఇద్దరు ఎమ్మెల్సీలు గెలుపొంది జీవీఎంసీ ఎక్స్ అఫీషియోలు కావడంతో మొత్తం 109 ఓట్లకుగాను కూటమి బలం 73కు చేరింది. సీపీఐకు చెందిన స్థాలిన్, ఇటీవల వైసీపీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి ముత్తంశెట్టి కుమార్తె కూటమికి మద్దతు ఇచ్చే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. అవిశ్వాస ప్రక్రియ అంతా వారంలో పూర్తి చేయాలని కూటమి నాయకులు భావిస్తున్నారు. ముందుగా మేయరును ఎన్నుకున్న తరువాత ఉప మేయర్లు, ఫ్లోర్ లీడర్లను ఎంపిక చేస్తారు

అవిశ్వాస తీర్మానానికి రంగం సిద్ధం

జీవీఎంసీలో కూటమికి కావలసిన బలం చేకూరడంతో ఇక ఆలస్యం చేయకుండా బుధవారమే మేయర్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టే అవకాశం ఉంది. కూటమి బలం వివరాలతో జీవీఎంసీ ఇన్‌ఛార్జి కమిషనర్, కలెక్టర్ హరేంధిరప్రసాద్‌ను కలిసి లేఖ సమర్పించనున్నారు. ఇప్పటికే మేయరుపై అవిశ్వాసం పెట్టడానికి కార్పొరేటర్లు సుంచి సంతకాలు సేకరించిన టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు.. తమ బలం ఇంకా పెంచుకోవడంలో విచయం సాధించారు. జీవీఎంసీ మేయరు పీఠాన్ని దక్కించుకోవడానికి కార్పొరేటర్లను సిద్ధం చేయాలన్న బాధ్యతలను నగర ఎమ్మెల్యేలకు టీడీపీ అధిష్ఠానం అప్పగించడంతో వారు కూడా వ్యూహాత్మకంగా చర్యలు జరిపి సఫలమయ్యారు.

మేయర్‌పై అవిశ్వాసానికి రెడీ

మహా విశాఖ నగర పాలక సంస్థ మేయర్‌గా గొలగాని హరివెంకటకుమారి బాధ్యతలు చేపట్టి మంగళవారం నాటికి నాలుగేళ్లు పూర్తి కావడంతో అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు చట్టపరంగా అవకాశం ఏర్పడిరది. అందుకు కూటమి సిద్ధమవుతోంది. ఈ మేరకు ఈ వారంలోనే కలెక్టర్‌కు నోటీస్ ఇచ్చే అవకాశం ఉందని తెలిసింది. జీవీఎంసీకి నాలుగేళ్ల కిందట జరిగిన ఎన్నికల్లో వైసీపీ 59, టీడీపీ 29, జనసేన 3, సీపీఐ, సీపీఎం, బీజేపీ ఒక్కొక్క వార్డు గెలుచుకున్నాయి. ఇండిపెండెంట్లు నాలుగుచోట్ల విజయం సాధించారు. రాష్ట్రంలో అప్పటికి వైసీపీ అధికారంలో ఉండడం, మెజారిటీ వార్డులను ఆ పార్టీ దక్కించుకోవడంతో ఇండిపెండెంట్‌లుగా గెలిచిన నలుగురు కార్పొరేటర్లు అధికార పార్టీకి మద్దతు పలికారు. టీడీపీకి చెందిన ఒక కార్పొరేటర్ వైసీపీలో చేరిపోగా, మరో ఇద్దరు కూడా ఆ పార్టీకి మద్దతు పలికారు. వైసీపీకి భారీ మెజారిటీ ఉండడంతో మూడు సార్లు స్టాండిరగ్ కమిటీ ఎన్నికలను ఏకగ్రీవం చేసుకుంది. అయితే 2024 సాధారణ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి రాష్ట్రంలో అధికారంలోకి రావడంతో కౌన్సిలర్లే బలాలు తారుమారయ్యాయి. వైసీపీలో చేరిన నలుగురు ఇండిపెండెంట్‌లో ఇద్దరు టీడీపీ, మరో ఇద్దరు జనసేనలో చేరిపోయారు. వైసీపీకి చెందిన దాదాపు 20 మంది కార్పొరేటర్లు టీడీపీ, జనసేనలో చేరిపోయారు. టీడీపీ నుంచి గెలిచినప్పటికీ వైసీపీకి మద్దతు పలికిన ఇద్దరు కార్పొరేటర్లు తిరిగి టీడీపీకి మద్దతు ప్రకటించారు. గత ఏడాది జూన్లో జరిగిన స్టాండిరగ్ కమిటీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించారు. ఆ తర్వాత మేయర్‌ను పదవి నుంచి దింపే ప్రయత్నాలు కూటమి నేతలు మొదలుపెట్టారు. కానీ అవిశ్వాసం పెట్టాలంటే కనీసం నాలుగేళ్లు పదవీకాలం పూర్తవ్వాలనే నిబంధన మునిసిపల్ చట్టంలో ఉండడంతో వీలుకాలేదు. ఈనెల 18 నాటికి మేయర్ పదవి చేపట్టి నాలుగేళ్లు పూర్తకావడంతో కూటమి నేతలు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. కూటమి కార్పొరేటర్లతోపాటు ఎక్స్ అఫీషియో సభ్యులు హెచాదాలో నగర పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల సంతకాలతో నోటీస్ సిద్ధం చేశారు. కలెక్టర్‌కు నోటీసు అందజేసేముందు సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌ను కలిసి మేయర్ మార్పు విషయాన్ని వివరించాలని నిర్ణయించారు. ఇప్పటికే టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు విజయవాడ చేరుకున్నారు. సీఎం, డిప్యూటీ సీఎం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన తర్వాత బుధ, గురువారాల్లో మేయర్‌పై అవిశ్వాస తీర్మానానికి సంబంధించి కలెక్టర్‌కు నోటీసు అందజేసే అవకాశం ఉంది.

వైసీపీ మంతనాలు

మరోవైపు వైసీపీ కూడా కూటమి వ్యూహాలను తిప్పికొట్టే పనిలో పడిరది. అవిశ్వాస తీర్మానం కోసం నోటీసు ఇస్తే ఏం చేయాలి? అవిశ్వాసం తీర్మానానికి అనుకూలంగా తమ పార్టీ సభ్యులు వ్యవహరిస్తే వారిపై ఎలాంటి చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉంది? కూటమి ఎత్తులు పారకుండా చట్టపరంగా అందుబాటులో ఉన్న అవకాశాలపై చర్చించేందుకు ఆ పార్టీ నేతలు గుడివాడ అమర్‌నాథ్, మజ్జి శ్రీనివాసరావు, తెన్నాల విజయ్‌కుమార్‌తోపాటు మరికొందరు సోమవారం రాత్రి సమావేశమయ్యారు. పార్టీ ఉత్తరాంధ్ర సమన్వయకర్త కురసాల కన్నబాబు సముద్రంలో పార్టీ కార్పొరేటర్లతో మంగళవారం మరోమారు సమావేశమైనట్లు తెలిసింది.

ఏపీలో విదేశీ వర్సిటీల క్యాంపస్‌లు

లోకేశ్ అన్నారు. ఏపీ ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్ధీకరణ చట్ట సవరణ బిల్లును మంత్రి శాసనసభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడారు. 2016లోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు యూనివర్సిటీల చట్టం తీసుకొచ్చిందని గుర్తు చేశారు. అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలన్న ఆలోచనతో ప్రైవేటు యూనివర్సిటీల స్థాపనకు నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. గతంలో విశాఖలో సెంచూరియన్ యూనివర్సిటీ ఏర్పాటైందన్నారు. ప్రైవేటు యూనివర్సిటీల సంస్థాగత మార్పులకు ఉద్దేశించి ఈ సవరణ బిల్లును తీసుకువచ్చామన్నారు.

రాష్ట్రంలో విదేశీ విశ్వవిద్యాలయాల క్యాంపస్‌ల ఏర్పాటు కోసం కూడా ప్రయత్నం చేస్తామని మంత్రి తెలిపారు. ప్రతిష్ఠాత్మక బిట్స్ పిలానీ సంస్థకు అమరావతిలో 70 ఎకరాలు కేటాయించామని.. టాటా లాంటి సంస్థలు కూడా వస్తున్నాయని వివరించారు. డీప్ టెక్ యూనివర్సిటీలో కూడా రాష్ట్రంలో ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. విశాఖలో ఏఐ, స్పోర్ట్స్ యూనివర్సిటీలో రావాల్సి ఉందన్నారు. దేశంలోని అత్యుత్తమ విశ్వవిద్యాల యాల క్యాంపస్‌లు ఏపీలో ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకుంటామని మంత్రి వివరించారు.

ప్రజాస్వామ్య దేశంలో పోలీసు రాజ్యం వద్దు

బెంచ్ బెయిల్ మంజూరుచేసింది. దర్యాప్తు పూర్తయి ఛార్జిషీట్ దాఖలు చేసినప్పటికీ నిందితుడి బెయిల్ పిటిషన్‌ను ట్రయల్ కోర్టు, గుజరాత్ హైకోర్టు తిరస్కరించాయి. మేజిస్ట్రేట్లు విచారించగలిగే కేసుల్లో బెయిల్ విషయాలను సుప్రీంకోర్టు ముందుకుతీసుకురావడం దురదృష్టకరమని అభయ్ ఎస్ ఓకా అసహనం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ఈ అంశాన్ని గురించి ప్రస్తావించడం ఇదే తొలిసారి కాదు. చిన్నచిన్న నేరాలకు సంబంధించిన కేసుల్లోను బెయిల్ మంజూరుచేయడంలో ట్రయల్ కోర్టులు, హైకోర్టులు మరింత ఉదారవాద వైఖరితో వ్యవహరించాలని సూచించింది.

పయోవృద్ధులకు వరం టైమ్ బ్యాంక్ కాన్సెప్ట్

ఇప్పుడు పరిస్థితులు మారటం వల్ల వారు ఒంటరితనం మారుతున్నారని, రోజువారీ అవసరాలలో, వారి భావోద్వేగ అవసరాలలో ఇతరుల తోడు అవసరమవుతుందని, ఈ టైమ్ బ్యాంక్ భావనతో ఆ పరిస్థితిని మార్చుకోవచ్చని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా సంబంధిత బ్రోచర్లు ఆవిష్కరించారు.

సేవ కోసం స్వచ్ఛందంగా..

టైమ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కాన్సెప్ట్ లో భాగంగా 18 ఏళ్ల అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వారు %ఇఎఫ్ఐఎవ-ఎఫిఅఎకీటఅఙఎఙ్ఞ.ఎకీవ% అనే వెబ్ అడ్రస్ లో లేదా టైం బ్యాంక్ ఇండియా అనే మొబైల్ యాప్ ద్వారా రిజిస్టర్ చేసుకోవచ్చని విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ జె. మాధవి చెప్పారు. రిజిస్ట్రేషన్, సేవ, పాస్ బుక్ పొందడం మొదలైనవన్నీ ఉచితంగా లభిస్తాయని తెలిపారు. యువకులు మాత్రమే కాకుండా, సహాయం అందించదానికి అర్హులైన వారందరూ స్వచ్ఛందంగా సేవ చేయవచ్చని, ఆ మేరకు వారి సమయం వారి పాస్ పుస్తకాలలో జమ అవుతుందని, వారు అవసరమైనప్పుడు ఇతరుల నుంచి సహాయం పొందవచ్చని పేర్కొన్నారు. సమాజిత సభ్యులను స్థానిక నిర్వాహకుల ద్వారా వారి కేపైస్ ధృవీకరిస్తామని, పోలీస్ వెరిఫికేషన్ కు కూడా పంపిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో భాగంగా టైమ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంస్థ వారు జిల్లా కలెక్టర్, ఇతర అధికారులను సత్కరించారు.

డ్రైం డీసీపీ రాజ్ కమల్, డీఆర్‌ఎం పీడీ లక్ష్మీపతి, ఆర్డీసీ ఆర్ఎం అప్పలనాయుడు, వి.ఎస్. కృష్ణ కళాశాల ప్రిన్సిపాల్ విజయ బాబు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు, టైమ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బలోచ్ వేర్పాటువాదుల

హుయాక్సిన్ ఝూంగ్‌షాన్ సెక్యూరిటీ సర్వీస్ సంస్థలు పాక్‌లోని చైనా జాతీయుల భద్రతను పర్యవేక్షించనున్నాయి.

బలోచ్ రెబల్స్ దాడుల నేపథ్యంలో చైనా జాతీయుల భద్రత ప్రధానంగా మారింది. గతేడాది ఇద్దరు చైనా జాతీయులపై ఆత్మాహుతి దాడి జరిగిన విషయం తెలిసిందే. తాజాగా ఏఎల్ఏ కార్యకలాపాలు ఉపపదుకున్న నేపథ్యంలో పాక్‌లో బీజింగ్ దళాలను మోహరించే అవకాశాలున్నట్లు ఇంటెలిజెన్స్ నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ ప్రాంతంలో చైనా బలగాల మోహరింపులో ఇది కీలక అడుగుగా మారనుంది.

మరోవైపు పాక్-చైనా సంయుక్త సెక్యూరిటీ కంపెనీ ఏర్పాటు చేయాలని బీజింగ్ ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. సీపెక్‌లోని ప్రాజెక్టులు, ఉద్యోగుల రక్షణ బాధ్యతల కోసం దీనిని వినియోగించాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో యాంటీ టెర్రరిజం కోఆపరేషన్ అగ్రిమెంట్‌పై సంతకం చేయాలని చైనా కోరుతోంది. ఇదే జరిగితే డ్రాగన్ సైన్యం పాక్ గడ్డపై అధికారికంగా అడుగుపెట్టేందుకు అవకాశం లభిస్తుంది.

ప్రస్తుతం చైనా-పాక్ ఎకనామిక్ కారిదార్‌లో దాదాపు 30 వేల మంది చైనా జాతీయులు పనిచేస్తున్నారు. వారి భద్రతే ప్రధాన అంశంగా మారింది. ముఖ్యంగా బలోచిస్థాన్, గ్వదార్ ప్రాంతాల్లో ముప్పు మరింత తీవ్రంగా ఉంది.

గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు

వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

తూర్పు గాజాను ఖాళీ చేయండి..

అటు ఐడీఎఫ్ కూడా దీనిపై ప్రకటన చేసింది. హమాస్ ఉగ్ర ముఠాకు చెందిన ప్రాంతాలను లక్ష్యంగా చేసుకునే భీకర దాడులకు పాల్పడుతున్నట్లు పేర్కొంది. మరోవైపు, హమాస్ నుంచి ప్రతీకార దాడుల ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో గాజా సరిహద్దు ప్రాంతాల్లోని న్యూక్లియ మూసివేయాలని ఇజ్రాయెల్ ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. ఇక, ఈ దాడుల దృష్ట్యా తూర్పు గాజాలోని ప్రజలు తక్షణమే ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయాలని ఇజ్రాయెల్ మిలిటరీ ఆదేశించింది. ఆ ప్రాంతంలో మరిన్ని దాడులు చేపడుతామని హెచ్చరించింది.

హమాస్ హెచ్చరికలు..

తాజా పరిణామాలను హమాస్ తీవ్రంగా ఖండించింది. ఈ దాడులతో ఇజ్రాయెల్ తమ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి బందీల ప్రాణాలను ప్రమాదంలో పడేసిందని పేర్కొంది. దీనికి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించింది.

ఇదీవల ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య తొలి దశ కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిన సంగతి తెలిసిందే. ఇందులోభాగంగా.. దాదాపు 30మందికి పైగా తమ వద్దనున్న బందీలను మిలిటెంట్ సంస్థ విడుదల చేయగా.. ప్రతిగా 2 వేల మంది పాలస్తీనా ఖైదీలను ఇజ్రాయెల్ విడుదల చేసింది. ఈక్రమంలోనే రెండో దశ కాల్పుల విరమణ ఒప్పందంపై చర్చలు జరగాల్సి ఉంది. అయితే, ఆవి అమలు దిశగా అడుగులు పడలేదు. మరోవైపు రంజాన్ నేపథ్యంలో తొలి దశ ఒప్పందాన్ని ఏప్రిల్ 20 వరకు కొనసాగించాలని అమెరికా ప్రత్యేక రాయబారి ప్రతిపాదించారు. దీనికి టెల్‌అవీవ్ అంగీకరించగా.. హమాస్ నిరాకరించింది. ఈనేపథ్యంలో హమాస్‌పై ఒత్తిడి తెచ్చేందుకు నెతన్యాహు చర్యలు తీసుకుంటున్నారు. అందులోభాగంగా గాజాకు వెళ్లే మానవతా సాయాన్ని అడ్డుకోవడంతో పాటు కరెంటు సరఫరాను ఇజ్రాయెల్ నిలిపివేసింది.

మోదీ, ట్రంప్ శాంతిని కాంక్షించే నేతలు

డైరెక్టర్ తులసీ గబ్బార్డ్ పేర్కొన్నారు. దిల్లీ వేదికగా జరుగుతోన్న 10వ 'రైసీనా డైలాగ్' కార్యక్రమంలో పాల్గొన్న తులసీ గబ్బార్డ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా భారత్ ప్రధాని మోదీ తో ట్రంప్ స్నేహబంధం గురించి ఆమె ప్రస్తావించారు. "అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎల్లప్పుడూ శాంతిని కాంక్షిస్తా.. బక్కత సాధించాలనే తాపత్రయం కలిగిన వ్యక్తి. ఆయన మాదిరిగానే భారత ప్రధాని మోదీ కూడా శాంతి పునరుద్ధరణ కోసం కట్టుబడి ఉంటారు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు స్వీకరించిన కొన్ని రోజులకే మోదీ వాషింగ్టన్ పర్యటన చేపట్టడం వారి మధ్య ఉన్న స్నేహబంధంతో పాటు వారి ప్రాధాన్యాలను చాటిచెబుతోంది. ఇరుదేశాల ప్రయోజనాల కోసం ఉత్తమ సేవలు అందించాలని నేతలిద్దరూ కృతనిశ్చయంతో ఉన్నారు" అని గబ్బార్డ్ ప్రశంసలు కురిపించారు.

ఈ సందర్భంగా ట్రంప్ 'అమెరికా ఫస్ట్' విధానంపై ఆమె స్పందించారు. "ఆయన ఒంటరివాది అని తప్పుగా అర్థం చేసుకోవద్దు. ట్రంప్ విధానాలను కొందరు తప్పుగా ఊహించుకుంటున్నారు. ఇతర దేశాలతో ఘర్షణలు పెంచుకోవాలని చూస్తున్నట్లు అభిప్రాయపడుతున్నారు. కానీ, ఆయన అలాంటి వ్యక్తి కాదు. సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకునేందుకు ఆయన ప్రాధాన్యమిస్తారు" అని తులసీ గబ్బార్డ్ వెల్లడించారు. రైసీనా డైలాగ్ కార్యక్రమం కోసం భారత్‌కు విచ్చేసిన తులసీ.. నిన్న ప్రధాని మోదీతో భేటీ అయిన సంగతి తెలిసిందే.

ప్రపంచ రాజకీయ, ఆర్థిక పరిస్థితులపై చర్చించడానికి మూడు రోజులపాటు నిర్వహించే 10వ 'రైసీనా డైలాగ్' 'ను ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం ప్రారంభించారు. న్యూజిలాండ్ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సాన్, అమెరికా జాతీయ నిఘా డైరెక్టర్ తులసీ గబ్బార్డ్, ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి ఆంద్రీ సైబిహోతో పాటు 125 దేశాలకు చెందిన 3,500 మంది ప్రతినిధులు ఇందులో పాల్గొన్నారు.

పురుషులకూ పొదుపు సంఘాలు

అమరావతి, (విశాఖ సమాచారమ్):- కేంద్ర ప్రభుత్వం ఆర్థర్యంలో పురుషులకు స్వయం సహాయక సంఘాల గ్రూపులు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి పొంగూరి నారాయణ వెల్లడించారు. పురుషులకు స్వయం సహాయక సంఘాల ఏర్పాటుపై అసెంబ్లీలో మంత్రి సమాధానం ఇచ్చారు. మహిళా గ్రూపులకు ఉన్న తరహాలోనే పురుషులకు కూడా స్వయం సహాయక సంఘాల విధివిధానాలు ఉంటాయని తెలిపారు. ఏపీలో విజయవాడ, విశాఖలో పురుషులకు ఈ స్వయం సహాకక గ్రూపులుఉన్నాయని వివరించారు. ఏప్రిల్ 2025 నాటికి అన్ని నగరాల్లో వర్తింపచేసే ఆలోచనలో కేంద్రం ఉన్నట్లు తెలుస్తుందన్నారు. బలహీన వర్గాలకు చెందిన పురుషులకు మాత్రమే ఈ గ్రూపుల్లో చేరే అర్హత ఉంటుందన్నారు. విశాఖ, విజయవాడలో ఇప్పటి వరకు 818 గ్రూపులు ఏర్పాటయ్యాయి. రేపాల్లపుగాణ ఇతర నగరాల్లో 1949 మాత్రమే ఏర్పాటు చేస్తే ఏపీలో కేవలం రెండు నగరాల్లోనే 818 గ్రూపులు ఏర్పాటు చేశామని ఆయన వివరించారు.

ఏమిటి పొదుపు సంఘాలు..?

కేంద్ర ప్రభుత్వం ఆరు రకాల గ్రూపులను ఈ స్వయం పొదుపు సంఘాలలో చేరెందుకు విధివిధానాలు రూపొందించింది. అందులో మొదటిది భవన నిర్మాణ రంగంలో పనిచేసేవారు, ఆ తర్వాత కేర్ వర్కర్స్, గిగ్ వర్కర్స్, ట్రాన్స్జెండ్ వర్కర్స్ ఉంటారు. ఈ విధంగా అసంఘటిత రంగాలలో పనిచేసే కార్మికులు , సిబ్బందితో పురుషులకు సంఘాలను ఏర్పాటు చేస్తారు. ఐదుగురు కలిసి ఒక గ్రూపుగా ఏర్పాటు కావచ్చు. స్థానికంగా ఉండే మెప్మా సిబ్బంది, సచివాలయ సిబ్బందిని కలిసి బ్యాంకు ఖాతాలను తెరవాలి. పురుషుల పొదుపు సంఘాలకు బ్యాంకు నుంచి ఏడు శాతం వడ్డీతో రుణాలు ఇస్తారు. ఈ పొదుపు సంఘాలకు ఆదరణ పెరుగుతోంది.

అల్లోగెమ్ లైఫ్‌సైన్స్ లిమిటెడ్, ముసాయిదా విడుదల

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- యాక్టివ్ ఫార్మాస్యూటికల్ పదార్థాల మధ్యవర్తులు మరియు ప్రత్యేక రసాయనాల యొక్క భారతీయ తయారీదారు అల్లోగెమ్ లైఫ్‌సైన్స్ లిమిటెడ్, మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ("సెబీ") తో దాని ముసాయిదా ఎర్ర హెరింగ్ ప్రాస్పెక్టస్‌ను దాఖలు చేసింది.

ఐపిఓలో ఫేస్ వాల్యూ యొక్క ఈక్విటీ షేర్ల యొక్క తాజా సంచిక ఉంటుంది, ఇది ప్రతి ఒక్కటి 190 క్రోర్స్ వరకు సమగ్రంగా ఉంటుంది మరియు ఫేస్ వాల్యూ యొక్క 7,155,000 ఈక్విటీ షేర్లను 10 రూపాయల విక్రయించడానికి ఆఫర్. అమ్మకం కోసం ఆఫర్ 3,577,500 ఈక్విటీ షేర్లను కంలిలాల్ రామన్లాల్ పటేల్ చేత గ్రా మరియు 3,577,500 వరకు 3,577,500 వరకు ఫేస్ వాల్యూ యొక్క ఈక్విటీ షేర్లు మనీషా బిపిన్ పటేల్ (ప్రమోటర్ సెల్లింగ్ షేర్హోల్డర్) చేత ఉన్నాయి.

ఆల్కెమ్ లైఫ్సైన్స్ లిమిటెడ్ట్రైపోజెస్ నెట్ నుండి ఉపయోగించుకోవటానికి పూర్తి లేదా పాక్షిక తిరిగి చెల్లించడం లేదా కంపెనీ ద్వారా లభించే కొన్ని రుణాలు మరియు సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం మరియు వ్యాపార అవసరాలను తీర్చడానికికంపెనీ.

ఒకే చోట చేరిన ప్రజల సమూహం

సహచరులు 2017 లో విలీనం చేయబడింది, ఆల్కెమ్ లైఫ్సైన్స్ లిమిటెడ్ యాక్టివ్ ఫార్మాస్యూటికల్ పదార్థాల మధ్యవర్తులు మరియు ప్రత్యేక రసాయనాల భారతీయ తయారీదారు. కీ స్టార్టింగ్ మెటీరియల్స్ (కెఎస్ఎంఎస్), జెనెరిక్ ఎపిఐ ఇంటర్మీడియట్స్ మరియు స్పెషాలిటీ కెమికల్స్ ఉత్పత్తిలో కంపెనీ ప్రత్యేకత కలిగి ఉంది. పైపెరాజైన్ ఉత్పన్నాలను తయారు చేయడంలో ఈ సంస్థ కీలకమైన ఆటగాడు, ఇవి క్యూటియాపైన్ వంటి ఏపీఐలను ఉత్పత్తి చేయడానికి క్లిష్టమైన మధి పదార్థాలు. ఈ సంస్థ డిసెంబర్ 2024 నాటికి 1,134 కెవిఎ యొక్క ప్రతిచర్య వాల్యూమ్ మరియు 60 కెవిఎ యొక్క హైడ్రోజనేషన్ సామర్థ్యం కలిగి ఉంది, ఇది భారతదేశంలో అతిపెద్ద వాటిలో ఒకటిగా నిలిచిందని సంరక్షణ నివేదిక తెలిపింది.

శంకర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శంకరరావుకు ఘన నివాళి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వ్యవస్థాపకుడు అత్యకూరి శంకరరావు 13వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. శంకర్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ కృష్ణకుమార్ తదితరులు శంకరరావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు . ఆయన నిస్వార్థ సేవలు దాత్యత్వాన్ని స్మరించుకున్నారు.

జనరల్ మేనేజర్ కె.రాధాకృష్ణన్, వైద్యులు టి. రవీంద్ర, కృష్ణ ప్రసాద్, సర్రిన్, కృష్ణ, అజయ్ శర్మ, చల్లా, శిరీష, గౌరవ సలహాదారు టి. సత్యనారాయణ, డీజీఎం (డీఆర్) కె. బంగారూరాజు, ఏజీఎం (హెచ్ఆర్) ఎస్.కె.ఎల్. రావు, విభాగాధిపతులు, ఉద్యోగులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే
ఎందరు సెం.
SANDT_TELECOM-ZONAL-VZM
పని పేరు: వాల్తేరు డివిజన్‌లో సీనియర్ సెక్షన్ ఇంజనీరు/టెలికాం/విజయనగరం వారి పరిధిలో టెలికాం తోరణ్ పని.
పనికయే అంచనా: ₹ 36,11,713.00.
బయానా: ₹ 72,200/- పూర్తి చేయు కాలం: 12 నెలలు.
బిడ్డింగ్ ప్రారంభం తేదీ: 19.03.2025
టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 02.04.2025రు 1500 గంటలు.
ఈ టెండర్లను సంబంధించిన మార్గదర్శకాలతో అర్హతను అనుసరించడమే మరియు పైన్నిన అర్హత మరియు అర్హత అందరికీ తెరవబడుతుంది.
ఇ-టెండరుకు సంబంధించిన పాలసీ పార్టీకి సమాచారం లభించు వెబ్సైట్ www.ireps.gov.in
సీనియర్ డివిజనల్ స్టోర్స్ & టెలికాం ఇంజనీరు, వాల్తేరు
PR-1091/P/24-25

విద్య, ఉద్యోగ సమాచారం

ఐటీబీపీ స్పోర్ట్స్‌కోటాలో 133 కానిస్టేబుల్ ఖాళీలు

ఇండో- టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్సు (ఐటీబీపీ) స్పోర్ట్స్ కోటాలో 133 కానిస్టేబుల్(జనరల్ డ్యూటీ), గ్రూప్-సి (నాన్ గెజిటెడ్, నాన్ మినిస్టీరియల్) ఖాళీలకు నోటిఫికేషన్ విడుదలచేసింది. అర్హులైన పురుష, మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది. మార్చి 04వ తేదీ నుంచి ఏప్రిల్ 2వ తేదీలోగా ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు.

ఖాళీల వివరాలు:

కానిస్టేబుల్ (జనరల్ డ్యూటీ)- 133 ఖాళీలు

పురుషులు: 70,

మహిళలు: 63

విభాగాలు: అథ్లెటిక్, స్విమ్మింగ్, షూటింగ్, బాక్సింగ్, వెయిట్‌లిఫ్టింగ్, బైక్వాండో, అర్చరి, జిమ్నాస్టిక్స్, కబడ్డీ, ఐస్‌హాకీ, హాకీ, ఫుడ్‌బాల్, గుర్రపు స్వారీ, కాయాకింగ్, రోయింగ్, వాలీబాల్, జూడో, రెజ్లింగ్, హ్యాండ్‌బాల్, ఐస్ స్కేయింగ్, పవర్ లిఫ్టింగ్, ఖోఖో, సైక్లింగ్, యోగాసన, పెన్కాక్ సిలాట్, బాస్కెట్‌బాల్.

అర్హత: మెట్రిక్యులేషన్ లేదా తత్సమాన విద్యార్హత, క్రీడాంశాల్లో వివిధ స్థాయిల్లో విజయాలు సాధించి ఉండాలి.

వయోపరిమితి: 18 నుంచి 23 ఏళ్ల మధ్య ఉండాలి.

బేసిక్ పే స్కేల్: నెలకు రూ.21,700 నుంచి రూ.69,100 ఉంటుంది.

ఎంపిక ప్రక్రియ: 03.04.2025 నుంచి 02.04.2025 వరకు జరిగిన పారా-4(డి) క్రీడల్లో పథకాలు పొంది ఉండాలి. అభ్యర్థులను ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్, ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్, డాక్యుమెంటేషన్, మెడికల్ ఎగ్జామినేషన్, మెరిట్ మార్కుల ఆధారంగా ఎంపిక చేస్తారు.

RRC Northern Recruitment: ఆర్ఆర్‌సీ స్పోర్ట్స్ కోటాలో గ్రూప్-డి పోస్టులు

దరఖాస్తు ఫీజు: రూ.100. ఎస్సీ, ఎస్టీ, మహిళా అభ్యర్థులకు ఫీజు చెల్లింపు నుంచి మినహాయింపు ఉంటుంది.

ముఖ్య తేదీలు...

ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం: 04-03-2025.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 02-04-2025.

ముఖ్యాంశాలు:

స్పోర్ట్స్ కోటాలో 133 కానిస్టేబుల్ ఖాళీలకు ఐటీబీపీ నోటిఫికేషన్ విడుదల చేసింది.

అర్హులైన అభ్యర్థులు ఏప్రిల్ 4వ తేదీలోగా ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.

ఎస్ఎస్‌సీ స్టెనోగ్రాఫర్ స్కిల్‌టెస్ట్ పరీక్ష తేదీలు ఏప్రిల్ 16, 17న ఎగ్జామ్



ప్రతిభ డెస్క్: దేశవ్యాప్తంగా వివిధ మంత్రిత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న స్టెనోగ్రాఫర్ గ్రేడ్-సి (గ్రూప్ బి, నాన్ గెజిటెడ్), స్టెనోగ్రాఫర్ గ్రేడ్-డి (గ్రూప్ సి) పోస్టుల నియామక రాత పరీక్ష స్కిల్ టెస్ట్ తేదీలు ఎస్ఎస్‌సీ విడుదల చేసింది. ఏప్రిల్ 16, 17 తేదీల్లో నిర్వహించనున్నట్లు ప్రకటనలో తెలిపింది. కేంద్ర ప్రభుత్వ శాఖాల్లో 2,006 స్టెనోగ్రాఫర్ ఉద్యోగాలకు గత ఏడాది జులై నెలలో ఎస్-ఎస్‌సీ ప్రకటన జారీ చేసిన విషయం తెలిసిందే. డిసెంబర్ 10, 11 తేదీల్లో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ పరీక్షలు జరిగాయి.

ఇంటర్ తర్వాత విద్యార్థులు

చేయడానికి అవకాశం ఉన్న ఉన్నతమైన 113 కోర్సులు ఇవే

001. ఏరోనాటికల్ ఇంజనీరింగ్
002. ఏరోస్పేస్ ఇంజనీరింగ్
003. ఆర్కిటెక్చర్ ఇంజనీరింగ్
004. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్
005. ఆస్ట్రోనమీ అండ్ ఆస్ట్రోఫిజిక్స్
006. ఆటోమొబైల్ ఇంజనీరింగ్
007. బయో మెడికల్ ఇంజనీరింగ్
008. బయో టెక్నాలజీ ఇంజనీరింగ్
009. సెరామిక్స్ ఇంజనీరింగ్
010. కెమికల్ ఇంజనీరింగ్
011. సివిల్ ఇంజనీరింగ్
012. కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్
013. ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్
014. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్
015. ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్
016. ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్స్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్
017. ఇంస్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్
018. మ్యాన్యుఫ్యాక్చరింగ్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్
019. మెరైన్ ఇంజనీరింగ్
020. మెకానికల్ ఇంజనీరింగ్
021. మెడికల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్
022. మెటలర్జీ
023. మెటరాలజీ
024. మైనింగ్ ఇంజనీరింగ్
025. నావల్ ఆర్కిటెక్చర్ ఇంజనీరింగ్
026. ఫిజికల్ సైన్సెస్
027. పాలీమర్ ఇంజనీరింగ్

అనకాపల్లి జిల్లాలో దారుణం!

మహిళను చంపి.. శరీర భాగాలను వేరు చేసి..

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- అనకాపల్లి జిల్లా కశింకోట మండలం బయ్యవరంలో దారుణం చోటుచేసుకుంది. ఓ మహిళను దుండగులు హతమార్చారు. అనంతరం శరీర భాగాలను వేరు చేసి బెడ్‌షీట్‌లో చుట్టి జాతీయ రహదారి పక్కన పడేశారు. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. బెడ్‌షీట్‌లో ఒక చేయి, కాళ్లు ఉన్నట్లు గుర్తించారు. హత్యకు గురైన మహిళ వయసు సుమారు 40 ఏళ్లు ఉంటుందని కశింకోట సీఐ స్వాపాన నాయుడు తెలిపారు. ఘటనాస్థలంలో ఆధారాలను పరిశీలించి క్లూస్ టీమ్ సాయంతో విచారణ చేపడతామని ఆయన చెప్పారు.

నూకాలమ్మ అలయం పై వివరణ ఇచ్చిన మాజీ శాసనసభ్యులు గణేష్

స్పీకర్ అయ్యన్న పాత్రుడు నాపై నిందలు చేయడం కరెక్ట్ కాదు

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):- నూకాలమ్మ ఆలయానికి సీఎంఆర్ అధినేత మావూరు వెంకటరమణ ఇచ్చిన రూ.10లక్షల నిధులకు సంబంధించి స్పీకర్ అయ్యన్నపాత్రుడు నాపై బురద జల్లడం న్యాయం కాదని నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. మంగళవారం గణేష్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎంఆర్ సంస్థ వ్యాపారంతో పాటు అనేక సేవా కార్యక్రమాలకు విరాళాలు ఇస్తున్నారని, వారి వ్యాపార సంస్థల్లో ఎంతో మంది ఉపాధి పొందుతున్నారన్నారు. అలాంటి సంస్థ విరాళంగా ఇచ్చిన నిధులను దోచుకోవాల్సిన అవసరం నాకు లేదని వివరించారు. సీఎంఆర్ సంస్థ ప్రకటించిన రూ.10లక్షల విరాళానికి సంబంధించి లావాదేవీలన్నీ సిఎంఆర్ సంస్థ మేనేజర్ మురళీ మోహను, నూకాలమ్మ గుడి చైర్మన్ ధనమిరెడ్డి నాగుకు మధ్య జరిగాయన్నారు. ఏ పనికి ఎంత ఖర్చు అయింది వివరాలు ఇచ్చిన తర్వాత లక్ష రూపాయల వంతున రెండు దఫాలుగా సిఎంఆర్ విరాళాన్ని ఖర్చు చేయడం జరిగిందన్నారు. రూ.10లక్షల నిధుల వ్యవహారంలో గుడి చైర్మన్, సిఎంఆర్ సంస్థ మధ్య జరిగిన లావాదేవీలపై తనపై బురదజల్లే విధంగా స్పీకర్ అయ్యన్న పాత్రుడు చేసిన వ్యాఖ్యలను ఖండించారు. దేవుడి సొమ్ము తినాలని ఎవరు అనుకోరని, నూకాలమ్మ గుడిలో నూతన విగ్రహం కోసం తాను స్వయంగా లక్ష రూపాయల విరాళం ఇచ్చి విగ్రహాలు తయారు చేయించారని చెప్పారు. వాస్తవంగా నర్సీపట్నం అబీద్ సెంటర్లో ఉన్న నూకాలమ్మ ఆలయాన్ని పునః నిర్మించడం కోసం స్పీకర్ అయ్యన్నపాత్రుడు హయాంలోనే రూ.10లక్షల నిధులు ప్రభుత్వానికి చెల్లించారని చెప్పారు. 2019 జనవరి 23లో తెలుగుదేశ ప్రభుత్వ హయాంలోనే పునఃనిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని చెప్పారు.

ఆ తర్వాత ఎన్నికలు కావడం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాంట్రాక్టర్ అప్పల నాయుడుకు 2019 డిసెంబరులో నిర్మాణానికి అనుమతులు ఇచ్చామన్నారు. రూ.40 లక్షల వ్యయంతో నూతన గుడిని తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నిర్మిస్తే తానే కట్టానని స్పీకర్ అయ్యన్న పాత్రుడు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. విరాళాలను అకౌంట్లకు ఎలా జమా చేస్తారని ప్రశ్నించారు.ఒక వేళ స్పీకర్ అయ్యన్న చెప్పినదే వాస్తవం అయితే నర్సీపట్నం శృతానం సుందరీకరణ కోసం ఇదే సిఎంఆర్ అధినేత రూ. 20 లక్షలు విరాళంగా ఇచ్చారని, ఆ నిధులను మున్సిపాలిటీ అకౌంట్ కు జమ చేయలేదని మాజీ ఎమ్మెల్యే గణేష్ ప్రశ్నించారు. అకౌంట్లకు జమ చేస్తే టెండర్లు పిలవాల్సి వస్తుందని, విరాళాలను నేరుగా ఖర్చు చేయడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో నర్సీపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, వైసిపి పట్టణ అధ్యక్షులు ఏకా శివ పాల్గొన్నారు.

దివ్యాంగులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలి

మండల విద్యాశాఖ అధికాల సి.హెచ్ తలుపులు - దివ్యాంగ విద్యార్థులకు 82 వేల రూపాయల విలువచేసే బోధనోపకరణ సామాగ్రిని వితరణ చేసిన పరవాడ ఎన్టిపిసి

రావికమతం, (విశాఖ సమాచారమ్):- కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద రావికమతం మండలం భవిత కేంద్రానికి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సహిత విద్యా విభాగం రిసోర్స్ రూముకు పరవాడ ఎన్టిపిసి వారు 82 వేల రూపాయలు విలువచేసే బోధనోపకరణ సామాగ్రిని వితరణ చేయగా వాటిని రావికమతం మండలం మండల విద్యాశాఖ అధికారి సిహెచ్ తలుపులు మరియు మేడివాడ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు వంకాయల రామారావు గారి చేతుల మీదుగా ప్రత్యేక ఉపాధ్యాయులు బి. మహాలక్ష్మి నాయుడు, జగన్నాథ నాయుడులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ సిహెచ్ తలుపులు మాట్లాడుతూ దివ్యాంగులను అన్ని రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.రావికమతం మండలంలో చదువు కుంటున్న దివ్యాంగ విద్యార్థులకు బోధనసోపకరణ సామాగ్రిని అందించిన పరవాడ ఎన్టిపిసి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. దివ్యాంగ విద్యార్థులకు అందజేసిన ఉపకరణాలను సద్వినియోగం చేసుకోవాలని అలాగే ప్రత్యేక ఉపాధ్యాయుల సహాయ సహకారాలతో ఈ ఉపకరణాలు దివ్యాంగుల పురోగతికి పురోభివృద్ధికి తోడ్పడతాయని అన్నారు. అలాగే దివ్యాంగ విద్యార్థులను ప్రోత్సహించి సరైన శిక్షణను అందిస్తే సాధారణ విద్యార్థుల వలె వారు కూడా అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తారని కొనియాడారు.మేడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ ప్రత్యేక ఉపాధ్యాయులు బి.మహాలక్ష్మి నాయుడు మాట్లాడుతూ పరవాడ ఎన్టిపిసి వారు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ పథకం కింద వితరణగా జిల్లా వ్యాప్తంగా 24 భవిత కేంద్రాలకు మరియు ఆరు రిసోర్స్ రూములకు కలిపి మొత్తంగా 30 కేంద్రాలకు సుమారు పదమూడు లక్షల రూపాయల విలువ చేసే బోధనోపకరణ సామాగ్రిని అందించడం జరిగిందని ,వీటిలో స్పీచ్ ట్రైనర్ , ఫిజియోథెరపీ స్టిములేటర్ , అటిజం విద్యార్థులకు స్టెప్ ఇన్ మెటీరియల్, ఫిజియోథెరపీ బాల్, స్పీచ్ తెరపి మిర్రర్ , దివ్యాంగ విద్యార్థులకు సె ప్రత్యేక శిక్షణను అందించేందుకు రౌండ్ టేబుల్, ఐదు కుర్చీలు అందించడం జరిగిందని అన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్ర శిక్ష ద్వారా దివ్యాంగ విద్యార్థులకు ట్రాన్స్క్రిప్ట్ అలవెన్స్ ఎస్కార్ట్ అలవెన్స్ ,హెూం బేస్డ్ అలవెన్స్ మరియు గడ్డి స్టైఫండ్ అలవెన్స్ ల కింద రావికమతం మండలానికి చెందిన 128 మంది దివ్యాంగ విద్యార్థులకు మూడు లక్షల 56 వేల రూపాయలను వారి అకౌంటులను అకౌంట్లో జమ చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో దివ్యాంగ విద్యార్థులు మరియు మేడివాడ ఉన్నత పాఠశాల విద్యార్థులు, మేడివాడ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది నాగేశ్వరరావు, అప్పలనాయుడు, ఎర్రయ్య, రమణాజీ ,పాపారావు, నాగమణి, శాంతి దేవి, కృష్ణవేణి, పద్మావతి, అన్నపూర్ణ, నాగేశ్వరరావు, సిఆర్పి శ్యాంసుందర్, లోవరాజు, ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మి నాయుడు ,జగన్నాథ నాయుడు, సరోజిని తదితరులు పాల్గొన్నారు.

క్వారీ లారీ రైల్వే ట్రాక్‌ను ఢీకొన్న ఘటనపై ప్రత్యేక సమావేశం

క్వారీ, లారీ యాజమానులతో సమీక్ష నిర్వహించిన అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):- సోమవారం తెల్లవారుజామున అనకాపల్లి పట్టణంలోని విజయరామరాజు పేట అండర్ బ్రిడ్జి వద్ద మార్కూరు నుండి అనకాపల్లి వైపు రాళ్లను తరలిస్తున్న ఓ క్వారీ లారీ నిర్లక్ష్యంగా నడుపుతూ రైల్వే ట్రాక్‌ను ఢీకొనడంతో ట్రాక్ దెబ్బతిన్న ఘటన పై జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తీవ్రంగా స్పందించారు.ఈ నేపథ్యంలో, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీమతి శ్రావణి ఆధ్వర్యంలో క్వారీ యాజమాన్యం, లారీ యజమానులు, డ్రైవర్లతో పోలీస్ గెస్ట్ హౌస్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో, అధిక లోడుతో ప్రయాణించే లారీలు, నిర్లక్ష్యంగా నడిపే డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ స్పష్టం చేశారు.

ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు

ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా క్వారీ లారీలు, గూడ్స్ లారీలు పై ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయనున్నట్లు పోలీసులు హెచ్చరించారు.గత నెలలో అనకాపల్లి ట్రాఫిక్, అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 11 లారీలను సీజ్ చేయడంతో పాటు ఆర్ టీ ఏ ద్వారా రూ.84,000/-, రూ.74,000/-, రూ.64,000/- వంటి భారీ జరిమానాలు విధించారు.లారీ డ్రైవర్ల నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడానికి లారీ యజమానులు, డ్రైవర్లకు కౌన్సెలింగ్ నిర్వహించి రవాణా నిబంధనలు, రహదారి భద్రతా నియమాల పై అవగాహన కల్పించారు.

భద్రతపై కట్టుదిట్టమైన చర్యలు

డీఎస్పీ శ్రావణి అనవసర రహదారి ప్రమాదాలు నివారించేందుకు పోలీసులు మరింత కఠినంగా వ్యవహరించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ రవాణా నిబంధనలను పాటించాలని, లేకపోతే కఠిన చర్యలు తప్పవని లారీ యజమానులు, డ్రైవర్లను హెచ్చరించారు.ఈ సమావేశంలో ఇన్స్పెక్టర్లు విజయ్ కుమార్, అశోక్ కుమార్, వెంకటనారాయణ, ఇతర పోలీసు అధికారులు, క్వారీ యాజమాన్యం, లారీ యాజమానులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

Spoken English -4

CONVERSATION BETWEEN RAILWAY ENQUIRY AND PASSENGER @

How to Start English Conversation Between Railway-Enquiry and Passenger at the railway Station.

- Passenger: Good Afternoon.- శుభ మధ్యాహ్నం సార్!

-- Railway Enquiry: Good afternoon, Sir. How may I assist you?- నేను మీకు ఎలా సహాయపడగలను?

-:Passenger: What time is the Chennai Express Expected?- చెన్నై ఎక్స్ ప్రెస్ ఏ సమయంలో రాగలదు?

- Railway Enquiry: The Scheduled time of its arrival is 5 O'Clock.- అది రావాల్సిన సమయం 5. గం.

- Passenger: But it's Already Fifteen minutes past four and there's no sight of its arrival as yet.- అది 4.45 కు రావాల్సి వుంది. అయితే వచ్చే సూచనలు ఇంకా కనబడటం లేదు.

Railway Enquiry: I'm Afraid it's running late by over an hour, and we have already made the railway announcement.-: గంటకు పైగా ఆలస్యంగా నడుస్తుదేమోనన్న భయంగా వుంది. ఇప్పటికే రైల్వే ప్రకటన చేసాము.

- Passenger: I haven't heard any such announcement. I've been at the railway station for about ten minutes.- అటువంటి ప్రకటన నేను వినలేదు. 10 ని.నుండి నేను రైల్వే స్టేషన్ వద్దే వున్నాను.

- Railway Enquiry: Perhaps, it was made before you came in. Let me check … it was made at 4.55, .-: బహుశా నీవు రాకముందే చేసి వుండవచ్చు.నన్ను చూడనివ్వండి. ఇది 4:55 కు చేయబడింది.

- Passenger: Do you Only made an announcement?- మీరు ప్రకటన మాత్రమే చేసారా?

-:Railway Enquiry: No, we also write them on the notice board just in the front of the ASM's Office.-; లేదు, ఏఎస్ఎమ్ ముందు వుండే నోటీసు బోర్డులో కూడా రాసాము.

- Passenger: Don't you think these announcements Should be a little more Frequent?- ఈ ప్రకటనలను మరి కొన్ని సార్లు తరచుగా చేయాలని అనుకోరా?

- Railway Enquiry: Well, I would rather not comment on it. For that, you can speak to the ASM, If you so wish.- మంచిది. దీని మీద నేను మాట్లాడను. కావాలంటే ఏఎస్ఎమ్ గారితో మాట్లాడండి.

- Passenger: Very well, So what's the status as of now? When Exactly will it come? - మరీ మంచిది. ప్రస్తుతానికి దాని స్టేటస్ ఏమిటి?సరిగ్గా ఎప్పుడు వస్తుంది?

- Railway Enquiry: At 6.10 But it may make up some time, or it may be delayed further. We'll make another announcement as and when we receive6: any fresh railway updates.- 6:10కు. కొంత సమయంలో రావచ్చు లేదా ఆలస్యమవ్వవచ్చు.కొత్త సమాచారం వచ్చాక మేము ఇంకొక ప్రకటన చేస్తాము.

Passenger: This will cause a lot of inconvenience to people. Have you thought of that?- ఇది ప్రజలకు చాలా అసౌకర్యాన్ని కలిగిస్తుంది.దాని గురించి ఎప్పుడైనా ఆలోచించారా?

Railway Enquiry: I'm Sorry, For the inconvenience. Bear with us for some more time, please, and make yourself comfortable in the waiting room.- అసౌకర్యానికి చింతిస్తున్నాము.మాతో కొంత సేపు భరించండి. దయచేసి వెయిటింగ్ రూంలో సేద దీరండి.

Passenger: All Right. Thank you.- అంతా బాగుంది.ధన్యవాదాలు.

By Dr.P.V.Ram

విశాఖ సమాచారమ్
బుధవారం 19-3-2025

'భాష' గొడవ

తమిళనాట భాషా వివాదంలో రాజకీయకోణమే ఎక్కువగా కనిపిస్తోంది. ఆసక్తిని బట్టి మనిషి ఎన్ని భాషలు నేర్చుకున్నా మంచిదే. ముఖ్యంగా మన జాతీయ భాష హిందీని నేర్చుకోవడం ఎన్నైనా అవసరం. అలా అని మాతృభాషను విస్మరించాల్సిన అవసరం లేదు కదా. మాతృ భాషను నేర్చుకుంటూనే హిందీని అభ్యసించడం మంచిదే కాదా! అయినా ఇది నిర్బంధం కూడా కాదు. ఈ విషయంలో మొదటి నుంచి తమిళనాడులో ఏ ప్రభుత్వం ఉన్నా ఎందుకోగాని హిందీని గట్టిగా వ్యతిరేకిస్తూనే ఉంది. జీవపరిణామక్రమంలో 70 వేల సంవత్సరాల క్రితం మనిషిలో మాట జన్యువు అభివృద్ధి చెంది, మాట్లాడడం నేర్పాడని శాస్త్రవేత్తలు అంటారు. మాటలన్నీ భాషగా మారి, ఆ భాష క్రమంగా అనేక భాషలుగా విస్తరించింది. ప్రపంచవ్యాప్తంగా ఈ రోజున వేల సంఖ్యలో భాషలున్నాయి. ఒక్క మనదేశంలోనే భాషలు, యాసలు కలసి రెండువేలకు పైగా లెక్క కొచ్చాయి. వాటిలో లిపిలేనివీ ఉన్నాయి. తెలుగులో సహా, కేవలం 22 భాషలనే రాజ్యాంగం గుర్తించింది. ఆ విధంగా భాషల మధ్య స్వాభావికంగానే అధిపత్యం, అసమానతలు ఉన్నాయన్నమాట.

బ్రిటిష్ పాలనతో ఇంగ్లీషు వచ్చి చేరింది. స్వతంత్రులమయ్యాక దానిని పక్కన పెట్టి దేశీయమైన ఒక భాషను జాతీయభాషగా చేసుకోవాలన్న ఆలోచన వచ్చి, హిందీ అందుకు అనువుగా కనిపించింది. ఇంగ్లీషును వెంటనే పక్కన పెట్టలేని స్థితిలో పాఠశాల, కళాశాలల స్థాయిలో ఇంగ్లీషు, మాతృభాష, హిందీ అనే త్రిభాషా సూత్రాన్ని కేంద్రం అమలులోకి తెచ్చింది. హిందీని వ్యతిరేకిస్తూ తమిళులు ఉద్యమించడంతో కేంద్రం మెట్టుదిగి ఇంగ్లీషు, తమిళం అనే ద్విభాషాసూత్రాన్ని వారు అమలు చేసుకోడానికి అవకాశమిచ్చింది. ఇప్పుడు మళ్ళీ కేంద్రం త్రిభాషా సూత్రం అమలు దిశగా వివిధ మార్గాలలో తమిళనాడుపై ఒత్తిడి తేవడం ప్రారంభించింది. అది చినికి చినికి పెద్ద రాజకీయ వివాదంగా పరిణమించడం చూస్తున్నాం.

ఇదంతా విద్యాలయాల స్థాయిలో మూడు భాషలను నేర్చడం గురించి! నిజానికి భాష, లేదా భాషలు నేర్చుకోవడమనేది ఆసక్తి, అభిరుచులతోనూ.. అంతకన్నా అత్యవసరంగా ఉపాధితోనూ, అందుకోసం దేశంలోని వివిధ ప్రాంతాలకూ, విదేశాలకూ వెళ్లగలగడంతోనూ ముడిపడినది. జాతీయ సమైక్యత కోసమే అయినా అన్యభాషా బోధనను సిలబస్‌లో భాగం చేసినప్పుడు, అందులో విద్యార్థి ఆసక్తి, అభిరుచులకు బదులు నిర్బంధానికే పై చేయి అవుతుందనీ, అలాంటి ఏ మొక్కు బడి భాషాభ్యసనమైనా విద్యార్థి దశతోనే ముగిసిపోయి నిరుపయోగమవుతుందనీ, చివరికి తమ అభిరుచికి తగిన, ఉపాధికి సాయపడే భాషకే పరిమితమవుతారనే అభిప్రాయాన్ని తోసి పుచ్చలేం.

భాషలే కాదు ఏది నేర్చుకోవడానికైనా ఆసక్తి, అవసరాలే కీలకాలు. భాషాప్రాతిపదికన రాష్ట్రాలు ఏర్పడకముందు అధికసంఖ్యాక భాషాజనమూ, సరిహద్దుల్లోని అల్పసంఖ్యాక భాషా జనమూ కూడా మాతృభాషతోపాటు పరికొన్ని భాషలు మాట్లాడే అవసరం ఉండేది. అది ఆ భాష లపై ఆసక్తికీ, వాటిలో ప్రావీణ్యానికీ దారితీయించి పలువురికి బహుభాషావేత్తలుగా గుర్తింపు నిచ్చింది.

వెనకటి హైదరాబాద్ రాష్ట్ర ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావుకు తెలుగు, సంస్కృతాలతోపాటు హిందీ, కన్నడం, మరాఠీ, ఉర్దూ, పారశీక భాషల్లో అభినివేశమూ, రచన చేయగలిగిన పాండిత్యమూ ఉండేవి. భారత మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు పదిహేడు దేశ, విదేశభాషలు తెలిసిన పండితుడిగా, రచయితగా ప్రఖ్యాతులు. ఆయన తెలుగు సాహిత్యం గురించి మాట్లాడినంత అనర్గళంగా, మరాఠీ, ఒరియా తదితర భాషా సాహిత్యాల గురించి కూడా మాట్లాడేవారు.

వెనకటి పండితులలో వేటూరి శివరామశాస్త్రి, పుట్టపర్తి నారాయణాచార్యులు తదితరులు కూడా బహుభాషావేత్తలుగా ప్రసిద్ధులు. భారతీయభాషలే కాక అనేక యూరోపియన్ భాషలు కూడా తెలిసిన పుట్టపర్తివారు గ్రీకు విషాదాంతనాటకాల నమూనాలో, సుయోధనుడు నాయకుడుగా, ఎలిజబెథన్ ఆంగ్లంలో 'ది హీరో' అనే రచన చేశారు. విశ్వనాథవారి 'ఏకవీర'నను మలయాళంలోకి అనువదించి, కేరళ ప్రభుత్వ ఆహ్వానంపై మలయాళ పద వ్యుత్పత్తి నిఘంటు సంపాదక వర్గంలో సభ్యులుగా చేరారు. వీరందరినీ బహుభాషావేత్తలను చేసింది అభిరుచి, అసక్తులే తప్ప ఇతరేతర నిర్బంధాలు కావు. పరభాషాభ్యసనానికి అవసరమూ, ఆసక్తీ తోడ్పడినంతగా నిర్బంధం తోడ్పడదు. దేశీయమైన ఒక ఉమ్మడి భాషను నేర్చుకోవడానికి ఇతరేతర మార్గాలు చూడాలి. అందులోనూ భాషా ప్రజాస్వామ్యానికి పెద్దపీట వేయాలి.

సౌర వ్యవస్థకు సూర్యుడే కేంద్రమన్న 'కోపర్నికస్'

నికోలాస్ కోపర్నికస్ సూర్యుడే కేంద్రమని, సూర్యుని చుట్టూ భూమి తిరుగుతున్నదని సిద్ధాంతాన్ని మొట్టమొదట ప్రతిపాదించాడు. పోలాండ్‌కు చెందిన మధ్య యుగపు ఖగోళ శాస్త్రవేత్త కోపర్నికస్. సూర్యకేంద్రక సిద్ధాంతాన్ని కొన్ని వందల ఏళ్ల క్రితమే ఆర్యభట్టు, ఉమర్ ఖయ్యూం లు ప్రతిపాదించారు.గ్రహాల కదలికల ఆధారంగా అవి సూర్యుని చుట్టూ తిరుగుతున్నాయని మొట్టమొదటి నిరూపించింది కోపర్నికస్ మాత్రమే. భూమి తన అక్షం పై తిరుగుతున్నదని, అందువల్లే రాత్రి పగలు ఏర్పడుతున్నాయని తెలిపాడు. భూభ్రమణ, పరిభ్రమణం వల్ల శీతోష్ణస్థితిగతులు, రుతువులు మారుతున్నాయని గ్రహించాడు. ఈవిషయాలన్నీ వాస్తవాలే అయినా అప్పటి పరిస్థితుల్లో వెల్లడించడానికి కోపర్నికస్ కు ధైర్యం చాలలేదు.అప్పటి సమాజం భూమే కేంద్రకమని నమ్మతున్నది. ఆయన చెప్పినా ఎవరూ ఈయనను నమ్మలేదు. మతగ్రంథాలు, జ్యోతిష్య గ్రంథాలలో సూర్యుడే భూమిచుట్టూ తిరుగుతున్నాడని వ్రాసి ఉంది." ఖగోళశాస్త్రాన్నే తలక్రిందులు చేస్తున్న మూర్ఖుడు" ఇతనను అని నిందించారు.అయినా కోపర్నికస్ తన చివర దశలో తాను సేకరించిన వివరాలున్నంటినీ గ్రంథంగా అచ్చు వేయించి మూడవ పోప్ పాల్ కు అంకితం చేసాడు.ఈ గ్రంథం జర్మనీలోని న్యూనెంబర్గ్ లో ప్రచురితమైంది. ఆయన రాసిన "ఆన్ ది రివల్యూషన్స్ ఆఫ్ ది హెవెన్లీ స్ఫియర్స్" అనే గ్రంథం తో వైజ్ఞానిక విప్లవం వచ్చింది. ఈపుస్తకం ఖగోళశాస్త్రం లో ప్రళయ పట్ల ఉన్న భావాలను పూర్తిగా మార్చివేసింది.ఈ పుస్తకంలోని అంశాలపై ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందన్న భయంతో ప్రచురణ కర్తలు ఈ పుస్తకంలో దీనిని 'విజ్ఞాన గ్రంథంగా పరిగణించకూడదు'అని ప్రచురించాయి. కాని కోపర్నికస్ కు 1543 మే21న 70 ఏళ్ల వయస్సులో మరణించేవరకూ ఈవిషయం తెలియదు.కోపర్నికస్ కంటే ముందు ఎంతోమంది భారతీయులు,గ్రీకు,ముస్లిం శాస్త్ర వేత్త లు సూర్యకేంద్రక సిద్ధాంతాన్ని ప్రస్తావించినా కోపర్నికస్ సైద్ధాంతికంగా నిరూపించడంతో ప్రాధాన్యం సంతరించుకున్నాడు. ఆయన చూపిన వివరాలు కెప్లర్, గెలీలియో, న్యూటన్, ఐన్ స్టైన్ వంటి శాస్త్ర వేత్త లకు మార్గదర్శకమైంది. కోపర్నికస్ పోలాండ్ లోని ఫ్రాన్స్ పట్టణంలో 1473లో జన్మించాడు,తండ్రి వ్యాపారి.పినతండ్రి మతాధికారి. ఈ రెండు అంశాలు కోపర్నికస్ పై ప్రభావం చూపాయి.1492లో క్రాకోవ్ విశ్వవిద్యాలయంలో చేరాడు. ఆల్బర్ట్ బ్రుడ్ జీస్కీ దగ్గర శిష్యరికం చేసాడు.ఇటలీలోని బోలోగ్నా విశ్వవిద్యాలయంలో న్యాయం,గణిత,ఖగోళ శాస్త్రాలు అధ్యనించాడు. గ్రీకుభాష నేర్చుకుని అనేక గ్రంథాలను అధ్యయనం చేసాడు.రోమ్ విశ్వవిద్యాలయంలో 29ఏళ్లవయస్సులో1502లో ఖగోళ శాస్త్ర నివుణుడిగా చేరాడు.విశ్వానికి కేంద్రం సూర్యుడా,భూమా అనే సందేహాలు కలిగాయి. అరిస్టాటిల్,టోలెమీ భూకేంద్రక సిద్ధాంతాన్ని బలపరిచారు. పైథాగరస్ సూర్య కేంద్రక సిద్ధాంతం కరెక్టని నమ్మాడు. దానిమీదే ఆలోచిస్తూ పరిశోధన సాగించాడు.ఆ తరువాత అక్కడ నుంచి ప్రౌవెన్ బర్గ్ లో కానన్ అనే మతాధికారిగా చేరాడు. కొన్నాళ్ళు వైద్యునిగా పనిచేసాడు. న్యాయమూర్తిగా రాణించాడు. క్రిష్టనయాలలో సంపాలిచ్చి పోలాండ్ ఆర్థిక దుస్థితి తొలగించాడు. పోప్ అభ్యర్థన మేరకు పంచాంగం సరిచేసి ఖగోళ శాస్త్రజ్ఞుడిగా ప్రసిద్ధి చెందారు. అనంతర కాలంలో కోపర్నికస్ కట్టిన లెక్కలు ఖచ్చితమైనవని, సంవత్సరం కాలంలో 28 సెకన్లు మాత్రమే తేడా వస్తుందని తేల్చారు. 1520లో ఆల్లెన్ స్టైయిన్ కాసిల్ గవర్నర్ గా పనిచేసి ట్యూటానిక్ వీరులను ఎదుర్కొన్నాడు. ప్రజాసేవ,మతసేవతో పాటు శాస్త్ర సేవ మాత్రం మానలేదు.ఏదివైనా సౌర వ్యవస్థ కు కేంద్రం భూమి కాదు,సూర్యుడిని సైద్ధాంతికంగా కోపర్నికస్ నిరూపించిన ఆ ఆనాటి సమాజం నమ్మలేదు. కాని తరువాతి తరం శాస్త్రజ్ఞులు కోపర్నికస్ చెప్పిందని నిజమని ఆధారాలతో సహా నిరూపించారు.

యం.వి.రామారావు, 8074129668

అతి చిన్న వయసులోనే అంతర్జాతీయ ఖ్యాతి

21 ఏళ్లకే మృతి చెందిన తోరు దత్ .. అప్పటికే గొప్ప రచయితగా పేరు



తోరు దత్ ఒక మార్గదర్శక బెంగాలీ కవయిత్రి. అనువాదకురాలు. ఇంగ్లీష్, ఫ్రెంచ్ రెండింటిలోనూ రాసిన తొలి భారతీయ మహిళలలో ఒకరు. తోరు దత్ రచన సంస్కృతులు, భాషలను అనుసంధానించే విధంగా ఉండేవి. ఇందో ఆంగ్లియన్ సాహిత్యానికి ఆమె చేసిన కృషి గణనీయమైనది. ఆమె కవిత్వ రచనలు ఒంటరితనం, వాంఛ, దేశభక్తి, వ్యామోహం ఇతివృత్తాలుగా సాగాయి.

తోరు దత్ 21 ఏళ్ళ వయసులో చనిపోయే ముందు తన శైలిలో రామాయణాన్ని రచించి ప్రపంచ పాఠకులకు అందించడం మరువలేనిది.

తోరు దత్, భారతదేశపు మొట్టమొదటి ప్రచురించబడిన మహిళా కవయిత్రి. ఇంగ్లీష్, ఫ్రెంచ్ భాషలలో వ్రాసారు, బహు భాషలలో ప్రావీణ్యం సంపాదించారు. సంచలనాత్మక రచనలు చేసారు. సరోజినీ నాయిడుకన్నా దశాబ్దాల ముందే, ఆమె పశ్చిమ దేశాలకు రామాయణ మహాభారతాలను పరిచయం చేసారు. నేటికీ సాహిత్యాన్ని ప్రభావితం చేసే వారసత్వాన్ని మిగిల్చుకున్నారు.

1800లలో, బెంగాల్‌లోని యువతులు వంటింటికే పరిమితమయిన రోజులవి. భారత దేశపు ప్రసిద్ధ మార్గదర్శక మహిళా కవయిత్రులలో ఒకరైన సరోజినీ నాయిడు జన్మించడానికి రెండు దశాబ్దాల కంటే ముందే, తోరు దత్ ఉన్నారు.

మార్చి 4, 1856న కలకత్తాలో జన్మించిన తోరు దత్ విద్యావంతులైన, ప్రగతిశీల బెంగాలీ క్రైస్తవ కుటుంబానికి చెందినవారు. గోవిన్ చుందర్ దత్, క్షేత్రమోని దంపతుల చిన్న కుమార్తె తోలు దత్.

18 సంవత్సరాల వయస్సులో, ఆమె బెంగాలీ, సంస్కృతం, ఇంగ్లీష్, ఫ్రెంచ్‌తో సహా పలు భాషలలో ప్రావీణ్యం సంపాదించారు. ఇంత చిన్న వయస్సులోనే, తోరు దత్ అప్పటికే ఫ్రెంచ్ కవిత్వాన్ని అనువదించారు. ప్రాచీన భారతీయ ఇతిహాసాలను ఆంగ్లంలో తిరిగి చెప్పగలిగారు. ప్రపంచవ్యాప్తంగా చదవేల రచనలు చేయడం ఆమె సాధించిన ఘనత.

ఉన్న కొద్ది సంవత్సరాలలోనే ఆమె చేయగలిగినంతా చేసారు. ఆమె భారతదేశానికి మొదటి ప్రపంచ సాహిత్య స్వరాలలో ఒకరుగా నిలిచారు. తోరు దత్ భారతదేశం నుండి ఇంగ్లీష్, ఫ్రెంచ్ భాషలలో వ్రాసిన మొట్టమొదటి మహిళా రచయిత్రి.

ఆమె మొదటగా ప్రచురించిన పుస్తకం, ఎ షీఫ్ గ్లీన్డ్ ఇన్ ఫ్రెంచ్ ఫీల్డ్స్. ఇది అనువాద ఫ్రెంచ్ కవితల సంకలనం. ఆమె 20వ ఏట విడుదలైంది.

అదే సంవత్సరంలో, మరో ఇద్దరు భారతీయ మహిళా రచయితలు కూడా తమ రచనలు ప్రచురించడం గమనార్హం. వారిలో ఒకర్తైన రస్సుందరి దేవి ఆత్మకథ వ్రాసారు. ౨ అమర్ జీవన్ (బెంగాలీలో). మరొకరు సర్వకుమారి దేవి నవల వ్రాసారు. దీప్నిర్వాణ్ (బెంగాలీలో).

తోరు దత్ చాలా ప్రగతిశీలమైన, విద్యావంతులైన కుటుంబానికి చెందినవారు కాబట్టి, ఆమె సోదరి, అరుకు చాలా మందికి లేని కొన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేవి.

క్రిస్టియన్ మిషనరీల ప్రభావాలను స్వీకరించిన కలకత్తాలో దత్ కుటుంబం మొదటిది. ఆమె తండ్రి 1862లో తోరు అరు సంవత్సరాల వయస్సులో క్రైస్తవ మతంలోకి మారారు. ఆమె తల్లి, క్షేత్రమోని దత్ (నీ మిట్టర్), మొదట్లో దీనిని ప్రతిఘటించారు. కానీ చివరికి క్రైస్తవ మతాన్ని ఆచరించక తప్పలేదు.

గోవిన్ చుందర్ దత్ కు భాషలు, కవిత్వం పట్ల మక్కువుక్కువ. ఆయన కుమార్తెలు అత్యుత్తమ విద్యను పొందేలా చూసారు. దీని ప్రభావం చాలా ముందుగానే కనిపించడం ప్రారంభించింది.

తోరు జీవితం సాహిత్యంతో మింగుడుపడని ఉంది. ఆమె కాలంలోని చాలా మంది భారతీయ బాలికల వలె కాకుండా, ఆమె బహుళ భాషలలో చదవడానికి, వ్రాయడానికి అవకాశమేర్పడింది. ఆమె తండ్రి, భారతీయ క్రిస్టియన్ బ్యూటర్ అయిన బాబు శిబ్ చుందర్ బెనర్జీ ద్వారా ఆమె ఇంట్లోనే చదువుకున్నారు. ఆమె బెంగాలీ, ఇంగ్లీష్, ఫ్రెంచ్ మరియు తరువాత సంస్కృతంలో నిష్ణాతులుగా మారారు.

1869లో, తోరుకు 13 సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడు, ఆమె కుటుంబం యూరప్‌కు తరలివెళ్లింది, అక్కడ ఆమె ఇంగ్లాండ్, ఫ్రాన్స్‌లలో గడిపారు. చిన్నప్పటి నుండి, ఆమె కేంబ్రిడ్జ్‌లో ఉన్నప్పుడు హాజరయ్యారు. అక్కడ, ఆమె మేరీ ఇ మార్టిన్‌తో స్నేహం చేసారు. ఆమె భారతదేశానికి తిరిగి వచ్చిన తర్వాత కూడా వీరి మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు కొనసాగాయి.

యూరప్ అనుభవం ఆమె ప్రపంచ దృష్టికోణాన్ని లోతైనా ప్రభావితం చేసింది. ఆమె ఫ్రెంచ్ కవుల రచనల పట్ల ఆకర్షితురాలయ్యారు. త్వరలోనే వాటిని ఆంగ్లంలోకి అనువదించడం ప్రారంభించారు. ఆమె యూరోపియన్ సాహిత్య సంప్రదాయాలలో మునిగిపోయినప్పటికీ, పురాణాలు, వాటి కథలపై ప్రత్యేక దృష్టి కొనసాగించడం విశేషం.

తోరు దత్ రచన సంస్కృతుల ప్రత్యేక సమ్మేళనం. ఆమె మొదటి ప్రచురించిన రచన, ఎ షీఫ్ గ్లీన్డ్ ఇన్ ఫ్రెంచ్ ఫీల్డ్స్ (1876), ఆంగ్లంలోకి అనువదించబడిన 165 ఫ్రెంచ్ కవితల సంకలనం.

ఇది ఒక అసాధారణ రచన. విశేష ఆదరణ పొందిన రచన. ఈ పుస్తకం భారతదేశంలోనూ, ఐరోపాలోనూ ప్రశంసలు అందుకుంది.

కానీ తోరు కేవలం అనువాదాలతో సంతృప్తి చెందలేదు. భారతీయ కథలను ప్రపంచానికి అందించాలని ఆమె ఆకాంక్షించారు. ఏన్షియంట్ బల్లాడ్స్ అండ్ లెజెండ్స్ ఆఫ్ హిందుస్థాన్‌లో (మరణానంతరం 1882లో ప్రచురితమైంది), ఆమె భారతీయ ఇతిహాసాలను ఆంగ్లంలోకి అనువదించారు. రామాయణం, మహాభారతం నుండి కథల ఆధారంగా రూపొందించబడిన కథలను ఆధునిక కవితా శైలి ద్వారా భారతీయ పురాణాల గొప్పతనాన్ని ప్రపంచ పాఠకులకు ఆమె పరిచయం చేశారు.

అదనంగా, ఆమె ఫ్రెంచ్ భాషలో ఒక నవల రచించారు. లే జర్నల్ డి మాడెమొయిసెల్లె డి ఆర్మార్ట్, సాహిత్య మార్గదర్శకురాలిగా ఆమె హోదాను మరింత సుస్థిరం చేసుకున్నారు.

ఆమె సాహిత్య ప్రకాశం ఉన్నప్పటికీ, తోరు దత్ జీవితం విషాదంతో గుర్తింపబడింది. ఆమె పెద్ద తోబుట్టువులు, అబ్జీ, అరు, చిన్న వయస్సులోనే మరణించారు. ఆమె కూడా క్షయవ్యాధితో అనారోగ్యానికి గురైంది. ఆమె ఆరోగ్యం క్షీణించినప్పటికీ, ఆమె తన లేఖలు, కవిత్వంలో తన ఆత్మను నింపుతూ రాయడం కొనసాగించారు.

ఆగష్టు 30, 1877న, 21 ఏళ్లు నిండిన కొద్ది నెలల తర్వాత ఆమె కన్నుమూసారు. కానీ ఆమె కథ అక్కడితో ముగియలేదు. 1882లో, ఆమె మరణానంతర కొన్ని రచనలు వెలుగులోకొచ్చాయి. భారతదేశపు గొప్ప సాహిత్యవేత్తలలో ఆమె చిరస్మరణీయమైన స్థానాన్ని సంపాదించుకున్నారు.

ఈరోజు, ఆమె ఇండో-ఆంగ్లియన్ సాహిత్యానికి మార్గదర్శకురాలు. ఇంగ్లీష్, ఫ్రెంచ్ భాషలలో అసలైన రచనలను వ్రాసిన మొట్టమొదటి భారతీయ మహిళ. ఆమె విక్టోరియన్ నిబంధనలను ధిక్కరించారు. ఒక భారతీయ మహిళ తన స్వంత సంస్కృతిలోనే కాక వలసవాదుల భాషలలోనూ వ్రాయగలదని నిరూపించారు తోరు దత్.

ఆమె తూర్పు పదమర మధ్య గతం - ప్రస్తుత మధ్య వంతెనను నిర్మించారు. ఒక శతాబ్దానికి పైగా, ఈ బెంగాలీ యువతి కవిత్వం ఇప్పటికీ వారి పరిస్థితులకు మించి కలలు కనే వారితో మాట్లాడుతుంది.

ఆమె జీవితం క్లుప్తంగా ఉండవచ్చు, కానీ తోరు దత్ ప్రభావం ఎంతైనా ఉందన్నది అక్షర సత్యం.

- యామిజాల జగదీశ్

విలువలున్న నేత ఆచార్య కృపలానీ

నేడు వర్ధంతి



ఆచార్య కృపలానీ నేటి పాకిస్తాన్ లోని హైదరాబాద్ లో 1888 నవంబర్ 11 న జన్మించారు. పూర్తి పేరు జీవత్ రామ్ భగవాన్ దాస్ కృపలానీ. కొంతకాలం మదన మోహన్ మాలవ్య అంతరంగిక కార్యదర్శిగా పనిచేశారు. ఇంగ్లీష్, చరిత్ర విషయాల ప్రొఫెసర్ గా ముజఫర్ లోనూ, బెనారస్ విశ్వ విద్యాలయం లో ప్రొఫెసర్ గా పనిచేస్తూ ఆ పదవిని త్యజించి సహాయ నిరాకరణోద్యమం లో పాల్గొన్నారు. 1922-27 మధ్య గాంధీజీ స్థాపించిన గుజరాత్ విద్యా పీఠాన్ని కి ఆచార్యులుగా ఉన్నారు. అప్పటి నుంచి ఈయనను ఆచార్య కృపలానీ గా అందరూ సంబోధిస్తారు. 1934-46 మధ్య అఖిల భారత కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా భార్యతలు నిర్వహించారు. 1946 లో అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షు లైనారు. దేశ పాలనకు సంబంధించిన నిర్ణయాలలో కాంగ్రెస్ పార్టీ అభిప్రాయాలు తీసుకోవాలని కృపలానీ భావన. దానికి నెహ్రూ, పటేల్ అంగీకరించక పోవడంతో వీరు కాంగ్రెస్ పార్టీ కి దూరమయ్యారు. వీరు అధికార పక్షానికి చెవిలోని జోరీగ లాగా పోరు పెట్టేవారు. గొప్ప విమర్శకులైనా వీరు అత్యవసర పరిస్థితుల్లో అరెస్ట్ అయ్యారు. తదనంతరం ఏర్పడిన జనతా ప్రభుత్వంలో గుర్తింపు పొందారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చే సమయానికి వీరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఉన్నారు. ఈయన భార్య సుచేత కృపలానీ ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఈమె మన దేశపు మొదటి మహిళా ముఖ్యమంత్రి. 1951 లో కృపలానీ కిసాన్ మజ్దూర్ పార్టీ ని ఏర్పాటు చేశారు. వీరు 94 ఏళ్ల వయస్సు లో మార్చి 19, 1982 న మరణించారు.

డా. జె.వి.ప్రమోద్ కుమార్
పైడిమెట్ల, 9490833108.

చరిత్రలో ఈ రోజు (మార్చి 19)

సంఘటనలు:

1932: చరిత్రాత్మక సిడ్నీ హార్బర్ వంతెన ప్రారంభం

జననాలు:

1900: ఫ్రెడెరిక్ జోలియట్ క్యూరీ, భౌతిక శాస్త్రవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత.

1901: నల్లపాటి వెంకటరామయ్య, ఆంధ్ర రాష్ట్ర ప్రథమ శాసనసభ స్పీకర్

1917: లాస్లో జాబో, హంగరీకి చెందిన అంతర్జాతీయ చెస్ గ్రాండ్ మాస్టర్

1952: మోహన్ బాబు, తెలుగు సినిమా నటుడు.

1952: బాబూ మోహన్ , తెలుగు సినీ నటుడు, రాజకీయ నాయకుడు

1954: ఇందూ షాలిని, భారత విద్యావేత్త

1966: చదలవాడ ఉమేశ్ చంద్ర, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పేరు గాంచిన పోలీస్ ఉన్నతోద్యోగి.

మరణాలు:

1978: మాడభూషి అనంతశయనం అయ్యంగార్, స్వాతంత్ర్య సమర యోధుడు, పార్లమెంటు సభ్యుడు, లోక్‌సభ స్పీకర్

1982: ఆచార్య జె.వి.కృపలానీ, భారతీయ రాజకీయ నాయకుడు.

1998: ఇ.ఎం.ఎస్.నంబూద్రిపాద్, భారత కమ్యూనిస్ట్ రాజకీయవేత్త, కేరళ మాజీ ముఖ్యమంత్రి.

2008: రఘువరన్, దక్షిణ భారతదేశానికి చెందిన సుప్రసిద్ధ నటుడు.

2013: సి.ధర్మారావు, తెలుగు భాషోద్యమ నాయకుడు, గాంధేయవాది.

2022: మల్లు స్వరాజ్యం, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు.

పంచాంగం

బుధవారం 19-3-2025
క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాణాయణం, శిశిరరుతువు
ఫాల్గుణ మాసం

తిథి	: బ. పంచమి రా. 12.37
నక్షత్రం	: విశాఖ రా. 8.50
వర్జ్యం	: రా. 1.17 ల 3.04

మీ కలాన్ని సంధించండి

కథలు, కవితలు, సాహిత్య, రాజకీయ విశ్లేషణలు, వ్యాసాలు, ప్రత్యేక కథనాలు, సందర్భోచిత కథనాలు... ఇలా ఏదైనా సరే.. రాసే ఆసక్తి ఉన్న వారు పంపవచ్చు. మీకు 'విశాఖ సమాచారమ్' దినపత్రిక చక్కటి వేదికగా నిలుస్తుంది. బాగున్న రచనలను మీ పేరు , ఫోటోతో సహా ప్రచురిస్తాము.

మీ రచనలు పంపించవలసిన ఈమెయిల్ అడ్రస్
vspnews4@gmail.com
వాట్సప్ నంబర్ : 9100986585.

కేజీ జీడీ పిక్కలకు రూ. 200 మద్దతు ధర ఇవ్వాలి

దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):- కేజీ జీడీ పిక్కలకు రూ.200/- లు ఇవ్వాలని ఆర్.వి.కె.ల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తు గిరిజన సంఘం ఆధ్వర్యంలో దేవరాపల్లి మండలం చింతల పూడి సచివాలయం ఎదుట గిరిజనులు దర్నా కార్యక్రమం చేపట్టారు. అనంతరం సచివాలయం అర్బికల్చర్ ఆఫీసర్ కు వినతిపత్రం సమర్పించారు వీరిని డుద్దేశించి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యాక్షులు బిటి దోర మాట్లాడుతూ.జీడి పంటకు గిట్టు బాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారని తెలిపారు. ప్రభుత్వం వరి,చెరకు,పత్తి మొదలగు పంటలకు మద్దతు ధర ప్రక టిస్తుందని.కాని జీడి పంటకు మాత్రం ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించడం లేదన్నారు మార్కెట్ సౌకర్యం కల్పించక పోవడం ధర కూడా నిలకడగా ఉండక పోవడం జీడిపిక్కల పంట సమయంలో వ్యాపారులు ధర తగ్గించి రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నారని తెలిపారు వ్యాపారుల చేతికి జీడిపిక్కలు చేరిన తరువాత ఆమాంతంగా జీడి ధర పెరుగుపోతుందని తెలిపారు. రైతులకు పెట్టుబడి ఖర్చులు కూడా రాక నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.జీడి పిక్కల ధర ప్రభుత్వం శాస్త్రీయంగా నిర్ణయించి అమలు చేయక పోవడంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరి స్తున్నారని తెలిపారు.జీడి రైతులను మోసగి స్తున్నారని తెలిపారు ప్రస్తుతం 80 కేజీల జీడి పిక్కల బస్తాకు వ్యాపారులు రూ. 8,000/- మాత్రమే చెల్లిస్తున్నారని దీంతో జీడి రైతులు వ్యాపారుల చేతిలో దోపిడీకి గురి అవుతున్నారని అన్నారు. జీడిపప్పు బస్తా 80 కేజీలు పిక్కలకు 22 కేజీల పప్పు వస్తుందని తెలిపారు మరో 3 కేజీలు ముక్కలు,తొక్కలు ఒక బస్తాకు 50 జీజీలు వస్తాయని. దీని ప్రకారం ప్రస్తుత మార్కెట్లో ధరల ప్రకారం సుమారు బస్తాకు రూ.19,400/- లు ఆదాయం వ్యాపారులకు వస్తుందన్నారు. ప్రొసెసింగ్ ఖర్చు బస్తాకు రూ.2,000/-లు, రైతుకు చెల్లించే రూ.16,000/- లు కలిపి మొత్తం రూ.18,000/-లు ఖర్చులకు పోగా ఒక బస్తాకు రూ.1900/- లు వ్యాపారులకు మిగులు తుందని తెలిపారు మార్కెట్ ధరలను పరిగణలంలోకి తీసుకొని జీడి రైతులకు న్యాయమైన ధర కల్పించి, రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేసారు కేజీ జీడీ పిక్కలకు రెండు వందలు రూపాయలు మద్దతు ధర ఇవ్వాలని ప్రతి భరోసా కేంద్రాలు ద్వారా ప్రభుత్వ మే కొనుగోలు చేయాలని కోరారు, ఈకార్యక్రమంలో జె.ఈశ్వరావు మూలగుమ్మి ఎర్రు నాయుడు తోపాటు అదిక సంఖ్యలో గిరిజన రైతులు పాల్గొన్నారు.

కైలాసగిరిపై నేచర్ కాటేజీల టెండర్ల రద్దు

● అనధికార లేఅవుట్లలో ప్లాట్లు కొనవద్దు ● నెలాఖరులోగా మల్టీలెవెల్ కారు పార్కింగ్, జీచ్‌రోడ్డులో సీ హరియర్ మ్యూజియం ప్రారంభం ● వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- కైలాసగిరిపై నేచర్ కాటేజీల నిర్మాణానికి సంబంధించిన టెండర్లను రద్దు చేశామని వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ వెల్లడించారు. వీఎంఆర్‌డీఏ తొమ్మిదో అంతస్తులో నూతనంగా నిర్మించిన సమావేశ మందిరంలో కమిషనర్ విశ్వనాథన్‌తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. నేచర్ కాటేజీలపై కోర్టు కేసులు ఉన్నాయని, అందువల్ల టెండర్లను రద్దు చేశామని వివరించారు. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా దర్బార్‌లో ప్రైవేటు లేఅవుట్ల ప్లాట్ల సమస్యలే ఎక్కువగా వస్తున్నాయని, అందువల్ల అనధికార లేఅవుట్లలో తక్కువ ధరకు ప్లాట్లు వచ్చినా కొనుగోలు చేయవద్దని సూచించారు. వీఎంఆర్‌డీఏ ఎన్‌టీఆర్ స్మార్ట్ టౌన్‌షిప్పులో తక్కువ ధరకే ప్లాట్లను అందిస్తోందని చెప్పారు. సీఎం చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి లోకేశ్‌ల సూచనల మేరకు స్థానిక ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి వీఎంఆర్‌డీఏ పరిధిలో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. సిరిపురంలో మల్టీ లెవెల్ కారు పార్కింగ్ భవనం, బీచ్ రోడ్డులో సీ హ్యారియర్ హెలికాప్టర్ మ్యూజియం ఈ నెలాఖరుకల్లా సీఎం చంద్రబాబునాయుడు చేతులు మీదుగా ప్రారంభిస్తామన్నారు. భోగాపురం విమానాశ్రయం పూర్తయ్యేలోగా ప్రతిపాదించిన 15 మాస్టర్ ప్లాన్ రహదారుల నిర్మాణం పూర్తిచేస్తామన్నారు.

అనకాపల్లి జిల్లాలో రూ.175 కోట్ల విలువైన భూమి

గత ప్రభుత్వ హయాంలో పేదల కాలనీల అభివృద్ధికి వీఎంఆర్‌డీఏ నుంచి రూ.175 కోట్లు ఖర్చు చేశామని, వాటి విలువకు సమానమైన భూమిని అనకాపల్లి జిల్లాలో ఇవ్వాలని ఇబీవల ప్రభుత్వం అక్కడి కలెక్టర్‌ను ఆదేశించింది కమిషనర్ విశ్వనాథన్ తెలిపారు. లాండ్ పూలింగ్‌లో సహకరించినందుకు రూ.790 కోట్ల విలువైన భూములను విశాఖ కలెక్టర్ ఇవ్వాల్సి ఉండగా, ఇప్పటికే రూ.600 కోట్ల భూమిని ఇచ్చారన్నారు. ఆదాయం పెంచుకోవడానికి ప్లాట్ల వేలం ప్రక్రియ చేపట్టామన్నారు. మాస్టర్ ప్లాన్‌పై గతంలో వచ్చిన అభ్యంతరాలను పరిశీలిస్తున్నామని, కొత్తగా అభ్యంతరాలను ఏఫిల్ నుంచి స్వీకరిస్తామని, త్వరలో పారదర్శకమైన మాస్టర్ ప్లాన్ తయారు చేస్తామని కమిషనర్ విశ్వనాథన్ చెప్పారు. సముద్ర తీరం కోత నివారణకు కేంద్ర ప్రభుత్వ నిధులతో పనులు చేపడతామన్నారు. కొన్నిచోట్ల రక్షణ గోడల నిర్మాణం, 22 ప్రాంతాల్లో మొక్కల పెంపకం చేపడతామన్నారు.

మాడుగులలో ట్రాఫిక్ సమస్య

వి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):- మాడుగుల నియోజకవర్గ కేంద్రంలో ట్రాఫిక్ సమస్యలు పెరుగుతున్నా. సోమవారం వారపు సంత కారణంగా రహదారిపై దుకాణదారులు అమ్మకాలు ఏర్పాటు చేయడం వల్ల అనేక ట్రాఫిక్ సమస్యలు కలుగుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు. మాడుగుల లో ప్రధాన రహదారి ఈ సంతను కలుపు ఉండడం ద్వారా రద్దీతో వాహనాలు రాకపోకలకు పలు అంతరాయాలు కలుగుతూ ప్రతి సోమవారం వాహన చోదకులు ఇక్కట్లు పడుతున్నట్లు చెబుతున్నారు. కనీసం వారని ఒక్కసారైనా అధికారులు స్పందించి ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

దోపిడీ లేని సమాజం కోసం సీపీఐ అలుపెరగని పోరు

అనకాపల్లి జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ

కే.కోటపాడు, (విశాఖ సమాచారమ్):- దోపిడీ లేని సమాజం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ చేసిందని, ఇప్పటికీ చేస్తూనే ఉందని, అనకాపల్లి జిల్లా సీపీఐ కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ అన్నారు. ఆదివారం ఉదయం కే కోటపాడు మండలం కింతాడ పంచాయతీ రామచంద్రపురం గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ తొమ్మిదవ మండల మహాసభ ఘనంగా జరిపారు. సిపిఐ కే.కోటపాడు మండల సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ మహాసభలో జిల్లా కార్యదర్శి బాలేపల్లి పాల్గొని ప్రసంగించారు. మూడు ఏళ్లకు ఒకసారి జరిగే ఈ సభలకు కమిటీలు ఏర్పాటు చేస్తామని చెప్పారు.1925 డిసెంబరు 26న కాన్పూర్ లో భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు అయిందని, ఇప్పటికీ 100 సంవత్సరాల్లో అడుగు పెడుతున్నామని చెప్పారు. ఈ 100 ఏళ్లలో ఎంతోమంది జైలు జీవితం గడపాలని, అలాగే ఎంతోమంది వీరమరణం పొందాలని అన్నారు. దోపిడీ లేని సమాజం కోసం ఇప్పటికీ పనిచేస్తున్నామని చెప్పారు. ఉమ్మడి జిల్లాలో ఇప్పటిదాకా నిరుపేదలకు 40 వేల ఎకరాలు పోరాటాలు చేసి పంచామని చెప్పారు. ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు కాలేదని వాటిని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం కమ్యూనిస్టు పార్టీ వివిధ శాఖల నాయకులు మాట్లాడారు. అనంతరం కే కోటపాడు మండల సమితి ఎన్నిక ఏకగ్రీవం అయింది. కమిటీలో ఏడుగురు సభ్యులను

నిర్ణయించగా సిపిఐ కమిటీ కార్యదర్శిగా గొల్లి దేవుళ్ళు, సహాయ కార్యదర్శిగా రెడ్డి అప్పలనాయుడు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వేచ లకు కాసు బాబు, నాయకులు పొంతపల్లి రామారావు, అనకాపల్లి రోడవరం చీడికాడ దేవరాపల్లి మండలాల సిపిఐ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాటీ లివర్‌ను తేలిగ్గా తీసుకోవద్దు

అందరూ శరీరానికి కేంద్రస్థానం గుండె అని అనుకుంటారు. కానీ.. అది కాలేయం అని.. అంతటి కీలకమైన అవయవానికి ఏవైనా సమస్యలొస్తే మొత్తం శరీరంపైనా ఆ ప్రభావం పడుతుందని.. ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటరాలజీ (ఎఐజీ) ఆస్పత్రుల చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి తెలిపారు.

నిర్లక్ష్యం చేస్తే కాలేయ క్యాన్సర్ ముప్పు

బీపీ, షుగర్, హృద్రోగాలకూ దారితీస్తుంది శారీరక శ్రమ లేకపోవడం, ప్రాసెస్డ్ ఆహారం,

జన్యు కారణాలతోనూ వచ్చే ప్రమాదం

పెద్దగా ఖర్చు లేకుండా ఏఐ ద్వారా దీన్ని గుర్తించే విధానాన్ని మేం అభివృద్ధి చేశాం

పదేళ్ల తర్వాత వచ్చే ఆరోగ్య సమస్యలనూ జన్యు పరీక్ష ద్వారా గుర్తించే పరిజ్ఞానం

సెల్ డొనేషన్, జన్యుమార్పిడి జంతువులతో సులువు కానున్న అవయవమార్పిడి

రక్తపోటు, మధుమేహం, కుంగుబాటు వంటివాటికి మలం క్యాప్సూల్స్‌తో వైద్యం

వచ్చే 2-3 ఏళ్లలో విప్లవాత్మక వైద్యవిధానాలు ఎఐజీ ఆస్పత్రుల చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి

ఏదాదికొకసారి ఆరోగ్య పరీక్షలు

క్యాన్సర్ వచ్చినట్టు తెలిస్తే.. 'అమ్మో' అని చికిత్స తీసుకుంటున్నారు. కానీ.. బీపీ, షుగర్ వంటి జీవనశైలి వ్యాధులు నిశ్శబ్దంగా తీవ్ర ప్రభావం చూపిస్తాయి. ఇది తెలియక చాలామంది పట్టించుకోవట్లేదు. నా సలహా ఏంటంటే.. ఏదాదికి ఒకసారి సమగ్ర ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి. అప్పుడు చాలా సమస్యలను మనం ముందే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవచ్చు. ఆహారపుటలవాట్లను మార్చుకోవడం, మందుల వాడకం ద్వారా వాటిని అదుపులో ఉంచుకోవచ్చు.

హైదరాబాద్: అందరూ శరీరానికి కేంద్రస్థానం గుండె అని అనుకుంటారు. కానీ.. అది కాలేయం అని.. అంతటి కీలకమైన అవయవానికి ఏవైనా సమస్యలొస్తే మొత్తం శరీరంపైనా ఆ ప్రభావం పడుతుందని.. ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటరాలజీ (ఎఐజీ) ఆస్పత్రుల చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి తెలిపారు. మరీ ముఖ్యంగా ఫ్యాటీ లివర్ సమస్య చాలా ప్రమాదకరమని, దాన్ని నిర్లక్ష్యం చేస్తే అది గుండెకు చేటు చేస్తుందని, అధిక రక్తపోటు, మధుమేహం తదితర ఎన్నో ఆరోగ్య సమస్యలకు కారణమవుతుందని మీడియాకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన వెల్లడించారు. ఫ్యాటీ లివర్‌కు చికిత్స తీసుకోకపోతే కాలేయ క్యాన్సర్‌గా మారే ప్రమాదం ఉందని.. పెరుగుతున్న ఫ్యాటీ లివర్ కేసుల కారణంగా మనదేశం లివర్ క్యాన్సర్ రాజధానిగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతోపాటు.. ప్రజల్లో పెరుగుతున్న ప్రాసెస్డ్ ఆహార వినియోగం గురించి, జన్యుక్రమం ఆధారంగా చికిత్సలు, అవయవ దానానికి ఐదులుగా సెల్ డొనేషన్, వైద్య పరిశోధనలు విస్తృతంగా పెరగాల్సిన అవసరం.. తదితర అంశాలపై ఆయన సవివరంగా మాట్లాడారు. అందులో కొన్ని ముఖ్యాంశాలు..

ఫ్యాటీ లివర్ కేసులు ఎలా పెరుగుతున్నాయి

మనకి స్వాతంత్ర్యం వచ్చిన కొత్తల్లో దేశంలో 10ల మందిలో ఈ సమస్య ఉండేది. అదిప్పుడు 40 శాతానికి చేరింది. చివరికి బడికెళ్లే పిల్లల్లో సైతం మేం పరీక్షలు చేయిస్తే.. 40ల మందికి ఈ సమస్య ఉన్నట్టు తేలింది. మొదలే రెండు దశల్లో ఉన్నప్పుడు దీన్ని గుర్తిస్తే.. కొన్ని ఔషధాలు, జీవనశైలి మార్పులతో రివర్స్ చేయగలం. మూడో దశలో గుర్తిస్తే.. రివర్స్ చేయలేం. దాని తీవ్రతను మాత్రమే తగ్గించగలం. ఫ్యాటీ లివర్‌ను గుర్తించి సరైన చికిత్స చేయించుకోకపోతే.. దాని ప్రభావం గుండె, మూత్రపిండాలపైన కూడా పడుతుంది. రక్తపోటు పెరుగుతుంది. ఉదాహరణకు.. గుండెపోటుతో వచ్చే చాలామందికి వైద్యపరీక్షల్లో ఫ్యాటీలివర్ కూడా ఉన్నట్టు తేలుతుంది. ఆ విషయం చెప్పే.. 'అవును సార్, పదేళ్ల నుంచి నాకు ఈ సమస్య ఉంది' అని అప్పుడు చెప్పారు. వారు ఆ సమస్యను పట్టించుకోకపోవడం వల్ల దాని ప్రభావం గుండెపై పడిందన్న విషయం వారికి అప్పుడు తెలుస్తుంది. కాబట్టి, ఫ్యాటీ లివర్ అంత ప్రమాదకరం కాదులే అనే దృక్పథాన్ని మార్చుకోవాలి.

కారణం ఏమిటి? ఎలా గుర్తించాలి?

ఇబీవల పెరిగిన జంక్ ఫుడ్ వినియోగం.. దానికితోడు సరైన వ్యాయామం లేకపోవడం ఫ్యాటీ లివర్ సమస్యను మరింత పెంచుతోంది. దురదృష్టవశాత్తు కొంతమందిలో జన్యువరంగానూ ఈ సమస్య వచ్చే ప్రమాదం ఉంది. ఫ్యాటీ లివర్ ఉన్నదీ లేనిదీ తెలుసుకోవడం ఖర్చుతో కూడుకున్న పని. స్కానింగ్‌లు చేయాల్సి వస్తుంది. కానీ మేం కృత్రిమ మేధ (ఏఐ) ద్వారా.. ఫ్యా టీలివర్ డయాగ్నోసిసను సులభతరం చేశాం. నాలుగు సాధారణ రక్త పరీక్షలు (సీబీసీ, లివర్ ఫంక్షన్ టెస్ట్, లిపిడ్ ప్రొఫైల్, ప్లేట్‌లెట్స్) చేసి వాటిలో వచ్చే ఫలితాలను ఏఐ ద్వారా విశ్లేషించి ఫ్యాటీ లివర్ ఉందీ లేనిదీ తెలుసుకునే ప్రక్రియను రూపొందించాం. ఇప్పటికే 10 వేల మందిపై దీన్ని పరీక్షించాం. ఈ పరిశోధన ఫలితాల్లో.. ఏఐ టూల్‌సు త్వరలో అందరికి అందుబాటులోకి తీసుకొస్తాం. దీంతో.. గ్రామీణ ప్రాంతాల్లోనూ ఫ్యాటీ లివర్‌ను తేలిగ్గా గుర్తించే వీలు కలుగుతుంది.

రోగుల శరీర తత్వం ఆధారంగా వారికి ఏ మందు బాగా పనిచేస్తుందో తెలుసుకుని ఆ మందులు ఇచ్చే పద్ధతి ఇది. ఉదాహరణకు.. ఒకే రోగానికి వాడే ట్యాబ్లెట్ ఒకరికి రోజుకు ఒకటి వేసుకుంటే సరిపోతుంది. మరికొందరికి రెండు రోజులకు ఒకటి వేసుకోవాల్సి రావచ్చు. ఏ జన్యువు ఏ ఔషధానికి ఎలా స్పందిస్తుందన్నది ఫార్మకోజీనోమిక్స్ ద్వారా తెలుస్తుంది. అందుకే నా దగ్గరకు వచ్చే వారికి మందులు రాయబోయే ముందు.. వారి నా ఈ పరీక్ష చేయించుకోమని చెబుతాను. దీనికి రూ.5 వేల దాకా అవుతుంది. దీన్ని కూడా జీవితంలో ఒకసారి చేసుకుంటే సరిపోతుంది. మనదేశంలో ఈ పరీక్ష మా దగ్గర మాత్రమే అందుబాటులో ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఐదారు ఆస్పత్రుల్లోనే ఇలా చేస్తున్నారు.

ఆరోగ్యంలో గట్ బ్యాక్టీరియా పాత్ర ఏమిటి?

బ్యాక్టీరియా మన శరీరాన్ని నియంత్రిస్తుంది. అందు నా గట్ బ్యాక్టీరియా మన ఆరోగ్యంలో కీలక భూమిక పోషిస్తుంది. మనం తినే ఆహారాన్ని కడుపులో ఉండే సూక్ష్మజీవులు వాడుకుని.. కొన్ని రసాయనాలను ఉత్పత్తి చేస్తాయి. ఆ రసాయనాలు మన ఆరోగ్యంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. అందుకే మా దగ్గర నాలుగేళ్లుగా బ్యాక్టీరియాకు సంబంధించిన జీనోమిక్స్ అనాలసిస్ చేస్తున్నాం. దీంతో ఒక్కొక్కరి శరీరంలో ఉన్న బ్యాక్టీరియా ఆధారంగా వారు ఏ ఆహారం తింటే మంచిది? ఎలాంటి ఆహారం తినకూడదు? అనే విషయాన్ని చెప్పగలం. కొందరిలో వారు తీసుకునే ఆహారమే వారిలో కుంగుబాటుకూ కారణమవుతుంది!

ఏఐజీలో చేస్తున్న ఇతర పరిశోధనలేమిటి?

ఆస్ట్రేలియాకు చెందిన శాస్త్రవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత.. బ్యారీ మార్షల్ పేరిట ప్రత్యేకంగా ఒక ల్యాబ్‌ను ఏర్పాటు చేశాం. అందులో అనేక పరిశోధనలు చేస్తున్నాం. మరో రెండు నెలల్లో మేం బ్యాక్టీరియా పర్సనలైజడ్ మెడిసిన్‌సు అందుబాటులోకి తీసుకురాబోతున్నాం. దీని ద్వారా.. బాధితుల చేగుల్లో ఏ బ్యాక్టీరియా తక్కువ ఉందో గమనించి దానికి తగ్గ క్యాప్సూల్ వేస్తాం. ఈ క్యాప్సూల్స్‌ను 'స్టూల్ (మలం)' నుంచి సేకరించి తయారు చేస్తారు. ఉదాహరణకు కొంతమందు ఎంత తిన్నా సన్నగా ఉంటారు. అలా సన్నగా ఉన్న వ్యక్తికి సంబంధించిన స్టూల్‌సు కాప్సూల్స్ రూపంలో తీసుకుని లావుగా ఉన్న వారికి ఇస్తే సన్నగా అవుతారు. వారానికి ఒకసారి చొప్పున ఏడాది పాటు చేసుకుంటే వారు సులువుగా సన్నబడే అవకాశం ఉంటుంది. అమెరికాలో అల్సరేటివ్ కొలైటిస్ సమస్యతో బాధపడుతున్న ఒక మహిళకు.. ఆరోగ్యవంతుడైన దాత నుంచి స్టూల్స్ సేకరించి క్యాప్సూల్ రూపంలో ఇస్తే ఆ సమస్య తగ్గింది. కానీ, సన్నగా ఉండే ఆమె లావుగా అయ్యింది. ఆ ఘటన ఆధారంగా దీనిపై పరిశోధనలు చేస్తున్నారు. అయితే, మలాన్ని క్యాప్సూల్ రూపంలో ఇస్తామంటే ఎవరూ అంగీకరించరు కాబట్టి.. పొడి రూపంలోకి మార్చి ఇస్తున్నాం. వాటిని 'క్రాప్‌స్యూల్స్' అంటారు. ఇప్పుడున్న చాలా మందులకు బదులుగా భవిష్యత్తులో ఇవే వస్తాయి. బీపీకి ఒక క్రాప్‌స్యూల్.. షుగర్‌కి ఒకటి.. ఇలా వస్తాయి. మధుమేహానికి సంబంధించి ఒక బ్యాక్టీరియాను (అకర్‌మెన్సియా మ్యూసినోఫిలా) ఇప్పటికే కనుగొన్నాం. ఆ బ్యాక్టీరియా ఇస్తే.. ఊబకాయం, మెటబాలిక్ సిండ్రోమ్, మధుమేహం వంటివి తగ్గిపోతాయి.

అవయవ దానం నిబంధనల్ని మార్చాలా..?

పదేళ్ల క్రితంతో పోలిస్తే తెలంగాణ, తమిళనాడులో అవయవదానం పెరిగింది. మన రాష్ట్రంలో జీవన్‌దాన్ ద్వారా బాగా చేస్తున్నారు. ఉత్తరాది రాష్ట్రాల్లో తక్కువగా ఉంది. ఇందులోని సమస్య ఏంటంటే.. అవయవాలను బ్రెయిన్ డెడ్ అయిన వారి నుంచి తీసుకోవాల్సి ఉంటుంది. ఈ విషయంలో ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా ఉన్నాయి. బ్రెయిన్‌డెడ్ అయినవారి కుటుంబాల భావోద్వేగాలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కొందరు ఈ నిబంధనల్ని దుర్వినియోగం చేస్తున్నారు. అలాంటి వారి విషయంలో జాగ్రత్తలు అవసరం. అలా గే దీనిపై దేశమంతా ఒకే విధానం లేదు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో పద్ధతి. ఢిల్లీ, పశ్చిమబెంగాల్ లో కుటుంబ సభ్యులతో పాటు బంధువుల నుంచి తీసుకోవచ్చు. మన రాష్ట్రంలో మాత్రం కుటుంబ సభ్యుల (భార్య, భర్త, కూతురు, కొడుకు) నుంచి మాత్రమే తీసుకోవాల్సి ఉంటుంది. అలా అని నిబంధనల్ని సరళతరం చేస్తే దుర్వినియోగం చేసే ప్రమాదం ఉంది.

అవయవదానం భవిష్యత్‌లో ఎలా ఉండనుంది?

రానున్న రోజుల్లో అవయవదానం కంటే సెల్ డొనేషన్ ఎక్కువ కానుంది. మన శరీరంలో బోన్ మ్యారో నుంచే అన్ని కణాలూ వస్తాయి. కాలేయంగానీ, గుండెగానీ.. అన్నీ దాన్నుంచే వస్తాయి. బోన్ మ్యారో నుంచి ప్రైమరీ సెల్స్‌ను తీసుకొని వాటిని ల్యాబ్‌లో కాలేయంగా, మూత్రపిండంగా మార్చవచ్చు. అందుకే మేం దీనికి సంబంధించి ఒక స్టెమ్‌సెల్ ల్యాబ్‌ను ఏర్పాటుచేశాం. అక్కడ మేం ఇప్పటికే బోన్‌మ్యారో కణాలను కాలేయకణాలుగా మార్చి 50 మంది పేషెంట్లకు కాలేయ మార్పిడి అవసరం లేకుండా చికిత్స చేశాం. భవిష్యత్తులో ఈ విధానం గొప్పగా అభివృద్ధి చెందనుంది. లివర్ సిర్రోసిస్, హృద్రోగాలు, మధుమేహం.. అన్నింటికీ ఈ విధానంలో చికిత్స చేయొచ్చు. అలాగే.. జన్యుమార్పిడి చేసిన జంతువుల అవయవాలను కూడా ఎలాంటి ఇబ్బందులూ లేకుండా మార్చిడి చేసే దిశగా పరిశోధనలు చేస్తున్నారు. ఇలా సెల్‌డొనేషన్, జన్యుమార్పిడి జంతువుల అవయవాలు అందుబాటులోకి వస్తే భవిష్యత్తులో అవయవ మార్పిడి పెద్ద సమస్య కాబోదు.

బీమా ప్రీమియం భారంగా మారదంపై..?

ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న సమస్య. ఈ సందర్భంగా అమెరికాలో తీసుకొచ్చిన ఒబామా కేర్ గురించి చెప్పాలి. బీమా సంస్థలతో ఒబామా ఎంతో పోరాటం చేశారు. ప్రీమియంలకు పరిమితులు పెట్టారు. ట్రంప్ వచ్చిన తర్వాత కూడా దాన్ని మార్చలేదు. అలాంటి విధానం మన దేశంలోనూ తీసుకురావాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వం ఆ దిశగా ఆలోచించాలి. ప్రివెంటివ్ కేరేను కూడా బీమా పరిధిలోకి తీసుకురావాలి. వినియోగదారుల వైద్యపరీక్షలకు అయ్యే మొత్తాన్ని బీమా సంస్థలు భరించేలా చర్యలు తీసుకోవాలి.

వైద్య పరిశోధన రంగంలో మనం ఫోకస్ చేయాల్సిన అంశాలేంటి?

ఇంజనీర్లు.. వైద్యులు కలిసి పని చేస్తే వైద్యరంగంలో అద్భుతాలు సాధించొచ్చు. మనం పెద్దగా పట్టించుకోని ఈ అంశానికి చైనా, అమెరికా బాగా ప్రాధాన్యమిస్తున్నాయి. ఆ క్రమంలోనే మేం ఐఐటీ హైదరాబాద్‌తో కలిసి ఆరు ప్రాజెక్టులపై పనిచేస్తున్నాం. ట్రిపుల్ ఐటీ, బెంగళూరులతో కలిసి కొత్త ఔషధాలు, యంత్రాల తయారీపై పరిశోధనలు చేస్తున్నాం. ఇలా మేం అభివృద్ధి చేసిన ఒక హైస్క్రీన్సిన్ అల్ట్రాసౌండ్ పరికరంతో.. సర్జరీ అవసరం లేకుండానే లివర్ క్యాన్సర్ కణాలను నాశనం చేయవచ్చు.

బిజీగా ఉంటూ పరిశోధనలెలా చేస్తున్నారు?

మా నాన్నగారు పాథాలజిస్టు. ఆయన పరిశోధనలకు చాలా ప్రాధాన్యం ఇచ్చేవారు. నేను బాగా ప్రాక్టీస్ చేస్తున్నప్పుడు ఒక రోజు పిలిచి.. "నువ్వో పెద్ద ఫెయిల్యూర్" అన్నారు అకస్మాత్తుగా. అప్పటికే దేశంలో పేరున్న గ్యాస్ట్రో ఎంటరాలజిస్టుల్లో ఒకడినైన నన్ను అలా ఎలా అంటారని అడిగితే.. "నువ్వు పరిశోధనలు చేస్తున్నావా? నీవి ఎన్ని రిసెర్చ్ పేపర్లు పబ్లిష్ అయ్యాయి?" అని అడిగారు. 35 ఏళ్ల క్రితం జరిగిందిది. అప్పటికే మా నాన్నగారి పరిశోధనలకు సంబంధించి నాలు గు వందల రిసెర్చ్ పేపర్లు పబ్లిష్ అయ్యాయి. ఆయన అలా అడిగాక నాలో ఆలోచన మొదలైంది. అప్పటి నుంచి పరిశోధనల మీద ఎక్కువగా దృష్టి కేంద్రీకరించాను. నావి ఇప్పటికి 1100 పరిశోధన పత్రాలు ప్రచురితమయ్యాయి. దేశంలోనే అత్యధికం ఇది. భవిష్యత్ తరాలకు నా వంతుగా చేయాల్సింది చేస్తున్నా.

మంచి అలవాట్లు

ఆరోగ్య కరమైన ఆహారం తినడం, రోజూ వ్యాయామం చేయడం, ప్రాసెస్డ్ ఆహారానికి, ధూమపానానికి, మద్యపానానికి దూరంగా ఉండడం, ఆరోగ్యానికి మేలు చేసే అలవాట్లు. పండ్ల రసాలు తాగడం కన్నా.. పండ్లు తినడం మంచిది. అల్ట్రాప్రాసెస్డ్ ఫుడ్‌సు నిరుత్సాహపరిచే విషయంలో ప్రభుత్వాలు సెలెబ్రిటీల సహాయం కూడా తీసుకోవాలి. సినీనటులు చెప్తే ప్రజలు విని పాటించే ప్రయత్నం చేస్తారు.

రైస్‌బ్రాన్ ఆయిల్.. ఆలివ్ నూనెతో సమానం

అసలు మన ఆహారంలో నూనెల వినియోగం తగ్గించాలి. అన్ని నూనెల్లోకీ రైస్‌బ్రాన్ ఆయిల్ ఉత్తమం. దాన్ని తయారుచేసేంది మన హైదరాబాద్ ఐఐసీటీ (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీనే అనే విషయం చాలా మందికి తెలియదు. శాచురేటెడ్ ఆయిల్స్ (సంతృప్త నూనెలు-కొబ్బరి నూనె, పామాయిల్ వంటివి) మంచివి కా వు. రైస్‌బ్రాన్ ఆయిల్ ఆలివ్ ఆయిల్‌తో సమానం.

సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రజా చైతన్య యాత్ర

అరకులోయ, (విశాఖ సమాచారమ్):- ప్రజా చైతన్య యాత్ర లో భాగంగా అల్లూరి జిల్లా అరకు వెళ్లి మండలం మాదగడ పంచాయతీ జాకర వలస (కుసుమగుడా) మెచ్చగూడ గ్రామాలకు రోడ్డు మంచినీరు సమస్య పరిష్కారం చేయాలని గ్రామస్తులతో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిందంగి రామారావు సుమారు రెండున్నర కిలోమీటర్ పాదయాత్ర చేసి మాదగడ పంచాయతీ సచివాలయం 2 లో చేరుకోవడం జరిగింది. తరతరాల నుండి వివిటిజిలైన జాకరవలస మెస్సాగూడ గ్రామస్తులు రోడ్డు అందుబాటులో లేక పీఎం జన్మన్ హౌసింగ్ నిర్మాణం విషయంలో అనారోగ్య సమస్య వచ్చినప్పుడు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు మారుమూల ప్రాంతమైన ఏజెన్సీ కావడంతో ఇల్లు నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించిన రెండు లక్షల ముప్పై తొమ్మిది వేలు సరిపోవడం లేదు, సొంత నిధులతో రోడ్డు వేసుకుని కొంత దూరం ఇటుకలు, ఇసుక ఐరన్ తీసుకువెళ్లి మధ్య దారి నుండి కూలీలు పెట్టుకుని అప్పులు చేసుకుని ఇల్లు నిర్మాణానికి పూనుకున్నారు పీఎం జన్మన్ హౌసింగ్ నిర్మాణానికి 10 లక్షలు యూనిట్ కాస్ట్ పెంచాలని మా గ్రామానికి మంచినీరు సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కే శాంతి .వి ఆనందరావు వి. పోతురాజు కే. సాయిబాబు, సన్యాసిరావు, సోమన్న, నల్ల ,అప్పన్న, రామచందర్ ,జ్యోతి, సుప్రియ ,కుమారి , రాధిక, రంభ ,గండు, ముత్యాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతుల కోసం ముసాయిదా చట్టం

కే.కోటపాడు, (విశాఖ సమాచారమ్):- మండలం కౌలు రైతుల కోసం కౌలు ముసాయిదా చట్టం ఈ శాసనసభలో ఆమోదింపు చేయాలని స్థానిక ఎమ్మార్వో గారికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కోశాధికారి గండినాయన బాబు మరియు ప్రజా సంఘాలు కన్వీనర్ ఎర్ర దేవుడు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మొత్తంలో 70 నుండి 8 శాతం కౌలు రైతులు భూమిని సాగు చేస్తున్నారు. వారికి సి సి ఆర్ కార్డులు అందజేసి స్కేల్ ఫైనాన్స్ క్రింద రుణ సదుపాయం కల్పించాలని. గత వైఎస్ఆర్ ప్రభుత్వం కౌలు రైతు చట్టం కౌలు రైతులకు ఎటువంటి సదుపాయాలు కల్పించకుండా భూ యజమానులకు లాభం వచ్చినట్టు కౌలు రైతులకు అన్యాయం చేసింది. ఇప్పుడు కూటమిప్రభుత్వం ఎన్నికల ముందు ఆమె ఇచ్చి ఇప్పుడు అమలు చేయలేదు, అందువలన కౌలు రైతు చట్టం పగడ్డంగీగా అమలు చేసి, కౌలు రైతులకు న్యాయం చేయాలని రైతు సంఘం జిల్లా కోశాధికారి గండి నాయన బాబు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ర దేవుడ సబ్బవరపు ముత్యాల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉద్ధండపురంలో సీఐఎస్ఎఫ్ సైక్లోథాన్

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):- సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ 56వ స్థాపన దినోత్సవం సందర్భంగా, సురక్షిత తీరాలు, సమృద్ధి భారతదేశం అనే థీమ్తో దేశవ్యాప్త సైక్లోథాన్ ను నిర్వహిస్తున్నారు. భారత తీర ప్రాంతాన్ని పూర్తిగా చుట్టేలా ఈ సైకిల్ యాత్రను రూపొందించారు. గౌరవనీయ హెంరీ శాఖా మంత్రివర్యులు శ్రీ అమిత్ షా మార్చి 7 న అరకోణేం, తమిళనాడు నుండి సైకిల్ ర్యాలీ ని వర్చువల్ ప్రారంభించారు. తీర ప్రాంత ప్రజలకు జాతీయ భద్రత పట్ల అవగాహన కల్పించడం, ఉగ్రవాదం, మాదక ద్రవ్యాలు, ఆయుధాలు మరియు పేలుడు పదార్థాలు వంటి ముప్పులపై వారికి సూచనలు ఇవ్వడం ఈ సైక్లోథాన్ ప్రధాన లక్ష్యం. ఈ సైక్లోథాన్ మార్చి 18 న ఉద్ధండపురం కు చేరుకోనుంది. మధ్యహ్నం 3 గంటల నుంచి 6 ఈ కార్యక్రమం జరుగుతుంది.. ఇక ర్యాలిని కొనసాగించేదుకు వీలుగా 18 వ తేదీన ప్రత్యేక సెండ్-ఆఫ్ కార్యక్రమం నిర్వహించనుంది. సైక్లోథాన్ కు ఫ్లాగ్ ఆఫ్ చేయనున్నారు. పాయకరావుపేట నియోజకవర్గం ప్రజలు,సీఐఎస్ఎఫ్ విభాగం కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని, స్థానిక ప్రజలను చైతన్య పరచేందుకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనుంది అని తెలిపారు.

మద్దతు ధర లేక చెరకు తోటకు నిప్పంటించిన రైతు

దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):- మండలం లోని కోత్తపెంట గ్రామంలో రొంగలి వెంకటరావు(తండ్రి) దేముడు అని రైతు మంగళవారం చెరుకు తోటకు నిప్పు అంటించుకున్నారు. చెరుకుపంటకు మద్దతు ధర లేదని గోవాడ షుగర్ ఫ్యాక్టరి క్రెషింగ్ సక్రమంగా లేదని మనస్తాపం చేంది ఈపని చేసినట్లు చెప్పుకోచ్చారు,ఈవిషయం తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న అక్కడి చేరుకోని పరిశీలించిన అనంతరం మాట్లాడారు, గోవాడ షుగర్ ఫ్యాక్టరీ గానూగాట తరచు ఆగి పోవడంతో ఇటు రైతులు, అటు కార్మికులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు రాష్ట్రం లోనే సహకార రంగంలో నడుస్తున్న ఏకైక షుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వాలు ఆదుకోక పోడంతో ఫ్యాక్టరీ భవిష్యత్తే ప్రశ్నార్థకంగా మారిందన్నారు! రఈప్రాంతంలో షుగర్ ఫ్యాక్టరీ లేకపోతే సుమారు 11 మండలాల్లో చేరుకు పంటకు ప్రత్యన్నమయం లేక రైతులు, కార్మికులు రోడ్డున పడతారని తెలిపారు. మన ప్రాంతంలో ఉన్న ఈ ఫ్యాక్టరీని కాపాడడం లో ప్రభుత్వం,బాధ్యత.కాని పాలక వర్గాలు పట్టీ పట్ట నట్లు వ్యహరిస్తు న్నాయని తెలిపారు గోవాడ షుగర్ ఫ్యాక్టరీని రక్షించుకోవడం కోసం ప్రజలే నడుం బిగించాలని పండించిన పంట రైతులకు కన్నతల్లి లాంటిదని ఇటువంటి పనులు చేయవద్దని తెలిపారు, రైతులు, కార్మికులు కోట్లాది రూపాయల బకాయిలన్ని వెంటనే చెల్లించాలని, ఫ్యాక్టరీకి తక్షణ సాయం 35 కోట్లు, పూర్తి ఆధునీకరణకు 350 కోట్లు ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేసారు,గోవాడ షుగర్ ఫ్యాక్టరీ రాష్ట్రం లోనే మంచి ఫ్యాక్టరీగా ఎన్నో అవార్డులు అందుకున్నదని తెలిపారు.ఫ్యాక్టరీ పరిధిలో 32 వేల ఎకరాల చెరుకు సాగుతో 23,000 సభ్య రైతులు సంవత్సరానికి 5 లక్షల టన్నులు, రోజుకి 4500 టన్నులకు పైగా క్రషింగ్ సామర్థ్యం కలిగి ఉండే దని తెలిపారు రైతులకు విత్తనం, ఎరువులు, పంచదార సబ్సిడీ ఇచ్చేదని.అలాంటి షుగర్ ఫ్యాక్టరీ పాలకుల నైపుణ్యం వల్ల నేడు లక్ష టన్నుల క్రెషింగ్ కు పడి పోయింది.తెలిపారు వచ్చే ఏడాది ఇది కూడా ఉండే పరిస్థితి లేదన్నారు క్రషింగ్ ప్రారంభ మైన ఈ రెండు నెల ల్లోనే 35 సార్లు క్రషింగ్ ఆగిపోయిందన్నారు దీనివలన ఫ్యాక్టరీకీ, రైతులకు మరింత నష్టం వస్తున్నది. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఈ ఫ్యాక్టరీని ఆధునీ కరిస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు అనకాపల్లి ఎం,పీ.సీఎం.రమేష్ కేంద్ర ప్రభుత్వం నుండి 200 కోట్లు తెస్తానని హామీ ఇచ్చారని తెలిపారు ప్రధాని మోడీ వద్ద ఎంతో పలుకుబడి ఉన్న వ్యక్తిగా చెప్పుకుంటున్న ఎంపీ.ఫ్యాక్టరీ కోసం ఎందుకు మోడీని అడగడం లేదు? ప్లైవేట్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ కోసం పదేపదే ఢిల్లీ చుట్టూ తిరుగుతున్న ఎం.పీ. రైతులు, కార్మికుల కష్టంతో నిర్మించబడి ఉన్న గోవాడ షుగర్ ఫ్యాక్టరీ కోసం ఒక్కసారైనా ఎందుకు ఢిల్లీ వెళ్ల లేదు? స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో పారి శ్రామిక అభివృద్ధి చేస్తున్నామని చెబుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గోవాడ సుగర్ ఫ్యాక్టరీని ఆధునీకరణకు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? కార్మికులకు నెలా నెలా జీతాలు రాక అప్పులు చేసి ప్రతుకు తున్నారు. రైతులకు గత ఏడాది బకాయిలు నేటికీ చేల్లించ లేదు,బకాయిల కైన ప్రభుత్వం ఎందుకు ఆదుకోవడం లేదు? ఇక్కడ రైతులు,కార్మికులు సియం రమేష్ కు ఓట్లేసి గెలిపించ లేదా? స్థానిక ఎమ్మెల్యేలు ఇద్దరు దీన్ని పూర్తి సామర్థ్యంతో నడువుతాన్నని ఎన్నికల్లో హామీ ఇచ్చారని తెలిపారు.ఫ్యాక్టరీని నేటి దుస్థితి నుంచి బయట పడేయ టానికి అసెంబ్లీలో చర్చించి నిధులను ఎందుకు రాబట్టలేక పోతున్నారని.ప్రశ్నించారు? ఫ్యాక్టరీని మూసి వేస్తే దీన్ని ఎలా సొంతం చేసుకోవాలనే ఆలోచన ఇక్కడ ప్రజా ప్రతినిధులకు ఉన్నట్టు ప్రజలంతా భావిస్తున్నారని తెలిపారు! కాబట్టి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎం.పీ.ఎమ్మెల్యేలు చొరవ తీసుకొని సహకార రంగంలో ఉండే ఏకైక ఫ్యాక్టరీని కాపాడడం కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు ఈప్రాంత రైతాంగం కష్టార్జితం తో నిర్మించబడ్డ గోవాడ షుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వాల నిర్లక్ష్యం, చిత్తశుద్ధి లేక కళ్ల ముందే కీళ కుని మేస్తుంటే ఈ ప్రాంత ప్రజలంతా చూస్తూ ఉరు.కోరని తెలియ జేయాలి,ప్రభుత్వం ఇక్కడ ప్రజాప్రతినిధులు, అధికారులు, పాలకవర్గం తక్షణమే రైతులు,కార్మికుల బకాయిలు చెల్లించేదుకు చర్యలు తీసుకోవాలి.తక్షణ సాయంగా రూ.35 కోట్లు, ఆధునీకరణకు రూ.350 కోట్లు అందించాలి. ఈప్రాంతంలో చెరకు పంటతో పచ్చగా పోలాలన్నీ, సస్యశ్యామలంగా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు లేదంటే చెరుకు తోటలకు నిప్పు అంటించుకున్న రైతు హత్యహత్యలు చేసుకోవడం పెద్ద పనికాదని అటువంటి పరిస్థితులు రాక ముందే ప్రభుత్వ ఫుగర్ ఫ్యాక్టరిని ఆదుకోవాలని బకాయి వెంటనే చేల్లించాలని వెంకన్న డిమాండ్ చేసారు.

మండల స్థాయి సమన్వయ కమిటీలు పనితీరును వేగవంతం చేయాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):- ప్రత్యేక అధికారులు స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం అమలుకు ఒక గ్రామం చొప్పున దత్తతీసుకొని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర విజయ కృష్ణన్ తెలిపారు. సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో మండల స్థాయి సమన్వయ కమిటీలు, స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం అజెండా అమలుపై నియోజకవర్గ, మండల, మునిసిపాలిటీల ప్రత్యేక అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ మండల స్థాయి సమన్వయ కమిటీలు పనితీరును వేగవంతం చేయాలని తెలిపారు. కమిటీ సమావేశాలపై ప్రతి వారం సమీక్ష చేయాలని,నివేదికను అందజే యాలన్నారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం అజెండా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, గ్రామాలలో పరిశుభ్రతపై రాను న్న మూడు వారాలలో ప్రత్యేక అధికారులు వారి పరిధిలో పర్యవేక్షణ వేగవంతం చేయాలని తెలిపారు.ప్రతి అధికారి ఒక గ్రామాన్ని దత్తత తీసుకొని ప్లాస్టిక్ రహిత ఆదర్శ గ్రామంగా మార్చాలని తెలిపారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర అజెండా అమలు కు కృషిచేయాలని తెలిపారు. అచ్చు తాపురం మండలం ఎం.జగన్నాధపురం గ్రామాన్ని జిల్లా కలెక్టరు దత్తత తీసుకున్నట్లు తెలిపారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర అజెండా పై ప్రజలకు అవగాహన కల్పించ టకు ప్రచార కార్యక్రమాలు నిర్వహిం చాలన్నారు. కార్యక్రమం అమలుకు ప్రణా ళిక రూపొందించుకోవాలని తెలిపారు. జిల్లా లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం నిషే దం పూర్తిగా అమలు చేయాలన్నారు. ప్లాస్టిక్ వినియోగ నిషేదం ఇంటి నుండే ప్రారంభిం చేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాలలో కాలువలు పూడిక తీయాలని, మురుగునీరు సక్రమంగా ప్రవ హించేలా కాలువల అనుసంధానం చేయా లని, మురుగునీరు మంచినీటి వనరులలో కలుపకుండా జాగ్రత్త చర్యలు తీసు కోవాలన్నారు. ప్రతి ఇంటికి చెత్తను వేరుచేసేలా తడిచెత్త, పొడిచెత్తలకు డస్ట్ బిన్ పద్ధతి అమలు చేయాలని, తడిచెత్తను గ్రామంలోనే వినియోగించుకోవడానికి, పొడిచెత్తను వేరుచేయడానికి గ్రామాలలో గల సంపద సృష్టి కేంద్రాలను వినియో గించాలని తెలిపారు. మునిసిపాలిటీల పరిధిలో పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టరు తెలిపారు. ప్రత్యేక అధికారులు గ్రామ సందర్శన చేయునపుడు సచివాలయాలను తనిఖీచేయాలని, గ్రామంలో అమలవుచున్న ప్రభుత్వ పథకాలు, స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర అజెండా అమలును పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టరు తెలిపారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు, కె ఆర్ సి సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్బలక్ష్మి, నియోజకవర్గ, మండల, మునిసిపాలిటీల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణ దినోత్సవంగా పాటించాలి కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):- గృహ నిర్మాణం, వేసవి వేడిమి, ప్రజా సమస్యల పరిష్కార వేదిక తగిలిన అంశాలపై జిల్లా కలెక్టర్ జిల్లా, మండల స్థాయి అధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శుక్రవారం గృహ నిర్మాణ కార్యక్రమాలు సామూహికంగా ప్రారంభించాలన్నారు. ప్రత్యేక అధికారులు మండల స్థాయిలో పర్యవేక్షణ చేసి ప్రతి శుక్రవారం గృహ నిర్మాణ దినోత్సవం పాటించి జిల్లాకు కేటాయించిన ఏడు వేల గృహాల లక్ష్యాలను జూన్ నాటికి పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. పిజిఆర్ ఎస్ లో రెవిన్యూ సంబంధిత అంశాలు ఎక్కువగా వస్తున్నాయని, వాటి పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గ్రామ పంచాయతీ అధికారులు ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాలని ఆయన స్పష్టం చేశారు. భవన నిర్మాణ అనుమతులు లేకుండా నిర్మాణాలు జరగరాదని ఆయన ఆదేశించారు. ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా నిర్మాణాలకు సహకరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రామ పంచాయతీ అధికారిని ఆదేశించారు. కొత్త పింఛన్లకు, ప్రభుత్వ మంజూరు చేయుటకు ఆదేశాలు రావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పింఛన్లకు దర భాస్తులు వస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వ ఆదేశాలు అందిన వెంటనే పింఛన్ల మంజూ రుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

సాసా పెద్ద ఎత్తున చేపట్టాలి, స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమాన్ని జిల్లాలో పెద్ద ఎత్తున చేపట్టాలని జిల్లా కలెక్టర్ అన్నారు. అక్టోబర్ 2వ తేదీ తరువాత ఎక్కడ అపారిశుద్ధత ఉండరాదని ఆయన స్పష్టం చేశారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను వినియోగించు కోవాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె హేమలత, గృహ నిర్మాణ సంస్థ ఇన్చార్జి డా.పి.ధర్మ చంద్రారెడ్డి, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం సుధారాణి జిల్లా అధికారులు పాల్గొన్నారు

రోడ్డు ప్రమాదంలో తాపీ మేస్త్రి మృతి

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):- శెట్టిపల్లి గ్రామానికి చెందిన మోపాడ సతీష్ వయసు 32 సంవత్సరాలు అదే గ్రామానికి చెందిన మోపాడు గోవిందుతో కలిసి మోపాడు గోవిందు యొక్క స్కూటీ మీద నర్సీపట్నం వెళ్లి తాపీ పని ఒప్పుకొని తిరిగి వస్తుండగా సోమవారము మధ్యాహ్నం రెండు గంటల సమయంలో రామలక్ష్మీపురం గ్రామం దగ్గర స్కూటీ ఏ పి 31ఈ హెచ్ 5211 నడుపుతున్న సతీష్ స్కూటీ స్ట్రీట్ గా నడపడం వల్ల అదుపుతప్పి రోడ్డుమీద పడిపోయి తలకి బలమైన కావడం గాయం అవడం వల్ల సతీష్ అపస్మారస్థితిలోకి వెళ్లడం జరిగింది.వెనక ఉన్న మోపాడు గోవిందు కు చిన్నచిన్న గాయాలు అయ్యాయి,అపస్మారంగా స్థితిలో ఉన్న సతీష్ ను గోవిందు మరియు చుట్టుపక్కల వారు 108 అంబులెన్స్ లో నర్సీపట్నం ఏరియా హాస్పిటల్ తీసుకెళ్లగా పరిస్థితి విషమంగా ఉండడంతో కేజీహెచ్ కి తీసుకొని వెళ్లారు, అయితే మంగళవారం తెల్లవారు ఝామున సతీష్ చనిపోవడం జరిగింది అని,ఈ విషయంపై మోపాడు సతీష్ భార్య గౌతమి పిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది అని పోలీసులు తెలిపారు.

శ్రీ శ్రీ పైడిమాంబ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ విరాళాలు

పరవాడ, (విశాఖ సమాచారమ్):- మండల కేంద్రమైన పరవాడ శ్రీశ్రీశ్రీ పైడిమాంబ ఆలయం పునర్నిర్మాణానికి అమ్మవారి మారువారం పండుగ సందర్భంగా మంగళవారం ఆలయం వద్ద. సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, వైకాపా రాష్ట్ర సీఆర్ఎస్ సభ్యులు పైల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ చుక్క రామునాయుడు ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా పరవాడ గ్రామ వాస్తవ్యులు పైల సత్యనారాయణ (ఫిష్ యార్డ్) కుమారుడు పైలా ప్రసాద్ అమ్మవారి ఆలయం పునఃనిర్మాణం కొరకు స్థల సేకరణ నిమిత్తం 2 లక్షల రూపాయిలు చెక్ ను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బందారు రామారావు, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, టి.డి.పి అధికార ప్రతినిధి పైల రామచంద్రరావు, పైల అప్పలనాయుడు, చీపురుపల్లి సన్యాసిరావు, పైల సురేష్, ఈశ్వర సతీష్, ఆదారి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి మారువారం పండుగ

పరవాడ, (విశాఖ సమాచారమ్):- అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడ గ్రామ ఆరాధ్య దేవత శ్రీశ్రీశ్రీ పైడిమాంబ అమ్మవారి మారువారం పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు తెల్లవారుజామ 5 గంటల నుండి అమ్మవారి దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద సినిమా హాలు జంక్షన్ వ్యాపారస్తులు రెడ్డి వెంకనాయుడు, ఎలక్ట్రికల్ శ్రీను, బండారు కన్నబాబు, మెడికల్ షాప్ సత్తిబాబు దరాల కుమార్, ధరాల ప్రసాద్, మెడికల్ షాప్ ప్రసాద్ వీరి ఆర్థిక సహాయంతో భారీ అన్న సమారాధన, జంక్షన్ వర్తక సంఘం పులిహోర, కన్నూరు దిలీప్ ప్రసాదం, ఎస్ టి బి ఎల్ మహిళా సంఘం ప్రసాదం, మంచినీళ్లు భక్తులకు అందజేశారు. గండి శ్రీనివాసరావు, సూర్య (సింగ్), రామచంద్రరావు, కర్రి ఎర్రాయుడు, బద్రి నాయుడు తదితరులు అమ్మవారి సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఘనంగా ముత్యాలమ్మ పండుగ

పరవాడ, (విశాఖ సమాచారమ్):- అనకాపల్లి జిల్లా ముత్యాలమ్మ పాలెంలో వెలసిన శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు తెల్లవారుజామ నాలుగు గంటల నుండి అమ్మవారికి చీర, సారే పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయం వద్ద నాయుడుపాలెం గ్రామానికి చెందిన కుంద్రపు మధు ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదం అందజేశారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

పరవాడ, (విశాఖ సమాచారమ్):- అనకాపల్లి జిల్లా పరవాడ మండలం తిక్కవానిపాలెం పంచాయతీలో రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమాలలో భాగంగా సీసీరోడ్లులను మంగళవారం ముఖ్య అతిథిగా పాల్గొన్న విశాఖ ఫార్మసిటి ఎండి డాక్టర్ లాల్ కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాంకీ ఫౌండేషన్ సీ ఎస్ ఆర్ నిధులు ద్వారా పార్మసిటి పరిసర ప్రాంతాల మౌలిక సదుపాయాలు కొరకు రాంకీ ఫౌండేషన్ కృషి చేస్తుందని అన్నారు .5 లక్షల వ్యయంతో సీసీరోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు, సర్పంచ్ చేపల మనేను. గ్రామంలో సీసీ రోడ్డులను చేపడుతున్నందుకు రామ్ కి ఫౌండేషన్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో విశాఖ పార్మసిటి డీఐఎం గిరిధర్ బక్కి ,పార్మసిటి ఎజీఎం రాఘవరెడ్డి రాంకీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ కె శ్రీకాంత్, జగదీష్ , మరియు గ్రామ సర్పంచ్ చేపల మనేను ,శిక్కాట అమ్మోరు ,సూరాడ ఎర్రయ్య,మెరిగి రాజు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో మండుతున్న ఎండలు

- పడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి
- ఆరోగ్యం కోసం తగిన సలహాలు ప్రజలు తీసుకోవాలని వైద్యులు అంటున్నారు

కొయ్యూరు, (విశాఖ సమాచారమ్):- మండలంలో ఎండలతో పడగలుపులతో ప్రజలు ఊక్క పోతకు గురవుతున్నారు. పడగాలులు తగలకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. బాడీ డైహైడ్రేషన్ కి గురికాకుండా చూసుకోవాలని ఎండలో ఎక్కువసేపు ఉండవద్దని వైద్యులు తెలుపుతున్నారు. ముఖ్యంగా పిల్లలు వృద్ధులు ఎండల్లో తిరగవద్దని సూచిస్తున్నారు. దాహం తీరడానికి పళ్ల జ్యూసులు, కొబ్బరి బోండాలు, మజ్జిగ కోసం వినియోగదారులు దుకాణాల వద్దకు వెళ్లడంతో వాటి అమ్మకాలు మండలంలో పెరిగాయి.

జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 40 ఫిర్యాదులు

- సంబంధిత పోలీసు అధికారులకు తక్షణ చర్యలకు సూచన
- జిల్లా అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 40 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, మోసపూరిత వ్యవహారాలు పంచి సమస్యలు ఉన్నట్లు గుర్తించారు.జిల్లా అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు స్వయంగా ఫిర్యాదుదారుల నుంచి అర్జీలు స్వీకరించి, వారి సమస్యలను పరిశీలించారు. సంబంధిత పోలీసు అధికారులకు తక్షణ విచారణ జరిపి, చట్టపరంగా సత్వర పరిష్కారం కల్పించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు.ప్రతి ఒక్కరికీ న్యాయం అందించేందుకు పోలీసులు కట్టుబడి ఉన్నారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును న్యాయబద్ధంగా పరిశీలించి, బాధితులకు న్యాయం చేసేందుకు చర్యలు తీసుకుంటాం" అని అదనపు ఎస్పీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్పి డి.వెంకన్న తదితర అధికారులు పాల్గొన్నారు.

363 కేజీల గంజాయి స్వాధీనం, 7 గురు నిందితులు అరెస్టు

- గంజాయి విలువ సుమారు 58 లక్షల పైనే
- రెండు కార్లు, రూ.50,000/- నగదు మరియు 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం
- పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్

అనకాపల్లి/సబ్బవరం, అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):- మంగళవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో మర్రిపాలెం టోల్గేట్ వద్ద గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వారిని అరెస్ట్ చేసి, వారితో రహస్యంగా తీసుకెళ్ళిన ఫార్చునర్ కారులో గంజాయి స్వాధీనం చేసుకోగా, అదే సమయంలో పైలట్ కారు బ్రెజ్జా కారు నుండి 7 నిందితులను పోలీసులు పట్టుకున్నారు.ఆయా నిందితులలో 6 గురు ఏ.ఎస్.ఆర్. జిల్లాకు, ఒకరు ఒడిశాకు చెందిన వారు ఉన్నారు. ఈ గంజాయి ఆంధ్ర-ఒడిశా సరిహద్దు నుండి పూణెకు తీసుకొని వెళ్తున్నారని అని డీఎస్పీ విష్ణు స్వరూప్ తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. అక్రమంగా తరలిస్తున్న 363 కేజీల గంజాయిని తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో టోల్గేట్ వద్ద వారిని అదుపులోకి తీసుకుని గంజాయితో పాటు రెండు కార్లు 50 వేల రూపాయల నగదు ఐదు సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గంజాయి విలువ సుమారు 58 లక్షలు ఉంటుందని తెలిపారు. ఈ కేసులో ఎదురుకు నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపా. ముగ్గురు పరారీలో ఉన్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్ సబ్బవరం ఇన్స్పెక్టర్ పి.రమణ, ఎస్సైలు పి.సింహాచలం, టి.దివ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.

బాలల హక్కుల సంరక్షణ కమిటీ రాష్ట్ర ఇన్చార్జిగా యర్రా యుగంధర్ కుమార్ నియామకం

కొయ్యూరు, (విశాఖ సమాచారమ్):- కొయ్యూరు. బాలల హక్కుల సంరక్షణ కమిటీ ఇన్చార్జిగాతూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి కి చెందిన యర్రా యుగంధర్ కుమార్ బాధ్యతలు చేపట్టినట్లుగా, అల్లూరి జిల్లా బాలల హక్కుల కన్వీనర్ రిమల గంగాధర్ తెలిపారు. బాలల హక్కుల చట్టం రాష్ట్ర కమిటీ కన్వీనర్ బూరుగుపల్లి దామోదర్, రాష్ట్ర కో కన్వీనర్, కాంగ శుభ ఆధ్వర్యంలో యుగంధర్ కుమార్ కు పదవిని అప్పగించామన్నారు. యుగంధర్ కుమార్ మాట్లాడుతూ గిరిజనుల విద్యార్థులకు, ఎల్లవేళల అందుబాటులో ఉంటానని, గిరిజన వసతి గృహాలలో విద్యార్థుల ఆరోగ్యపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని, యుగంధ ర్ కుమార్ తెలిపారు.

తెలుగుదేశం కార్యకర్తలంతా ఐక్యంగా ముందుకు సాగాలి

రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి బండారు అప్పలనాయుడు

వి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):- తెలుగుదేశం కార్యకర్తలంతా ఐక్యంగా ముందుకు సాగాలని మాడుగుల మండల తెలుగుదేశం పార్టీ సమావేశంలో బండారు అప్పలనాయుడు పిలుపునిచ్చారు. స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద నిర్వహించిన మాడుగుల మండల తెలుగుదేశం పార్టీ సమావేశానికి ముఖ్య అహ్వానితులుగా రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి బండారు అప్పలనాయుడు పాల్గొని మాట్లాడారు. మండలానికి మంజూరైన ఎన్సి, ఎస్టీ, టీసీ, ఓసి రుణాలకు గాను ఈనెల 22లోగా దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. అలాగే రైతు సోదరులకు మంజూరైన వ్యవసాయ పరికరాలు నిమిత్తం దరఖాస్తులు చేసుకోవాలని తెలియజేశారు. తెలుగుదేశ పార్టీ సభ్యత్వాలు చేసుకున్న వారు బూత్ ఇన్చార్జిల దగ్గర సభ్యత్వకార్డులు తీసుకోవాలని సభ్యత్వం ఉన్న ప్రతి కార్యకర్తకి ఇన్సూరెన్స్ సదుపాయం గురించి అప్పలనాయుడు వివరించారు. అలాగే కుటుంబ సాధికార మిత్రులు సూతనంగా ఏర్పాటు చేయడం కోసం ప్రతి 60 మంది ఓటర్లకి ఒక మగ ఒక ఆడ సాధికార మిత్రులని 22వ తేదీకి ప్రతి బూత్ కి ఎంతమందిని అవసరమో అంత మందిని నియమించనున్నట్లు చెప్పారు. కూటమి పార్టీ అధికారంలో ఉన్నందున చేసే ప్రతి పనిలో టిడిపి, జనసేన, బిజెపి మిత్రులందరూ కలిసి పని చేస్తూ నిధులు గురించి గానీ స్కీములు గురించి గానీ చర్చించుకుని కార్యక్రమం నిర్వహించాలని ఆయన అన్నారు. రానున్న సంవత్సరంలో స్థానిక ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని అందరూ పని చేయాలని ఆయన ఆకాంక్షించారు. నిర్దిష్టంగా ఉంటున్న అధికారులు గురించి సమావేశంలో చర్చిస్తూ స్థానిక నాయకుల కి తెలియజేయకుండా కార్యక్రమాలు చేస్తున్న అధికారులని గుర్తిస్తూ వారి గురించి అధిష్ఠానానికి తెలియజేయాలని హితవు పలికారు. రానున్న ఏప్రిల్ మే జూన్ నెలలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమములో కూటమి పార్టీ సభ్యులందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు, మండల క్లస్టర్ ఇంచార్జెస్ పుప్పాల రమేష్, గొల్లవిల్లి శ్రీరామ్మూర్తి మరియు గ్రామ శాఖ అధ్యక్షుడు రంజిత్ వర్మ, జిల్లా పార్టీ టీసీ అర్జనైజర్ కెళ్ళ కాశి బాబు, ఎస్సీ సెల్ అర్జనైజర్ మరువాడ తాళ్ళరావు మండలంలో గ్రామ శాఖ అధ్యక్షులు, నీటి సంఘం అధ్యక్షులు, కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు తదితరులు హాజరయ్యారు.

గిరిజన గ్రామాల్లో వేసవి హాహాకారాలు..!

మంచి నీటి కోసం తిప్పలు

రావికమతం (అనకాపల్లి), (విశాఖ సమాచారమ్):- వేసవి ఆరంభం కాపడంతో గిరిజన గ్రామాల్లో హాహాకారాలు తప్పడం లేదు. గుక్కెడు మంచి నీటి కోసం అక్కడి ప్రజలు సరకం చూస్తున్నారు. ముఖ్యంగా పీవీటీజీ కొండు తెగ గిరిజన వాసులు తాగునీటి కోసం సుదూరాలకు వెళ్ళాల్సి వస్తోంది. అనకాపల్లి జిల్లా రోలుగుంట, రావికమతం వి.మాడుగుల మండలాల్లో కొండ శిఖర గ్రామాలైన ఆర్ల పంచాయతీ, పెద్దగరువు తదితర ప్రాంతాల్లో 12 కుటుంబాల్లో 70 మంది జనాభా ఉంటున్నారు. రావికమతం మండలం చీమలపాడు పంచాయతీ కొండ శిఖర గ్రామాల్లో జీలుగులోవ, సోంపురం, ఐంధ ప్రాంతంలో మరో 13 పీవీటీజీ కుటుంబాల్లో 60 మంది జనాభా ఉంటున్నారు. జీ మాడుగుల మండలం అవురువాడ పంచాయతీ పరిధిలో మరో 6 పీవీటీజీ కుటుంబాలున్నాయి. ఇవన్నీ కొండ శిఖర ప్రాంతాల్లో ఉన్నవే. తమకు జల్ జీవన్ మిషన్ ద్వారా అందాల్సిన మంచి నీటి సౌకర్యం లేదని, కొండ శిఖర గ్రామాల్లోని ఊట గడ్డలు సైతం మండే ఎండలకు ఆడుగుండిపోతున్నాయి. వాస్తవానికి ఈ నీటిని తాగడం వల్ల గిరిజనులు తరచూ అనారోగ్యానికి గురి కావాల్సి వస్తోంది. జ్వరం వచ్చినా, జబ్బు చేసినా దోలీ కట్టుకుని సుమారు 8 కి.మీ దూరం ప్రయాణం చేయాల్సి ఉంటుంది. అధికారులు స్పందించి తమకు వెంటనే మంచి నీటి సమస్య పరిష్కరించాలని వారంతా కోరుకున్నారు. ఫలితం లేకపోతే జెడ్పీ సమావేశాల సమయంలో ఖాళీ బిందెలతో నిరసన తెలియజేస్తామని కొండు ఆదివాసీలు కొర్ర గౌరీ, కిలో రుక్క తదితరులు ఈ సందర్భంగా మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.

కూటమి ప్రభుత్వంలో అంగన్వాడీలకు అంతా మంచే

అరకులోయ, (విశాఖ సమాచారమ్):- టిడిపి నాయకులు చిన్న సహకారంతో అంగన్వాడీ సిబ్బందికి కుర్చీల వితరణ కార్యక్రమంలో ఆ పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ వైర్మన్ సియ్యారి దొన్నుదొర మాట్లాడుతూ మీ కష్టాన్ని గుర్తించకుండా వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం రెండు నెలలపాటు మిమ్మల్ని రోడ్డున పడేసిందని ఇకనుంచి ఆ సమస్య ఉండబోదని కూటమి ప్రభుత్వంలో అంగన్వాడీలకు అంతా మంచే జరుగుతుందని ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ వైర్మన్ , టిడిపి అరకు నియోజకవర్గ ఇన్చార్జి సియ్యారి దొన్నుదొర గారు తెలిపారు. పెదబయలు మండల అంగన్వాడీ సిబ్బందికి మంగళవారం కుర్చీలను ఉచితంగా అంద జేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు చిన్న ఆర్థిక సహకారంతో ఈ వితరణ కార్యక్రమం నిర్వహించారు. పెదబయలు ఐసిడిఎస్ కార్యాలయంలో పిల్లలకు సేవ చేయడం అనేది భగవంతుడికి సేవ చేయడంతో సమానం అని ఆ భాగ్యం అంగన్వాడీ సిబ్బందికి దొరికిందని తెలిపారు. పిల్లలకు , వృద్ధులకు సేవ అందించడం అంత సులువైనది కాదని ఎంతో ఆదర్శప్రాయమైన భావాలు, సేవ పట్ల గౌరవం ఉన్నవారు మాత్రమే చేయగలరన్నారు. మీ సేవలను ప్రభుత్వం మాత్రమే కాకుండా స్థానిక నాయకులు కూడా నిరంతరం గమనిస్తున్నారన్నారు. మీరు పడుతున్న ఇబ్బందులను మా నాయకులు చిన్న పరిశీలించి కుర్చీల ఉచితంగా అందించాలనే ఆలోచన ఆయనకు వచ్చిందన్నారు. అంగనవాడీ సిబ్బంది సమావేశమైనప్పుడు కూర్చునేందుకు కుర్చీ గాని సమావేశ మందిరం గాని లేక ఇబ్బంది పడుతున్నారన్న విషయం తన దృష్టికి తీసుకు వచ్చారని ఆయన తెలిపారు. సమావేశానికి సంబంధించిన బిల్లింగ్ నిర్మాణానికి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని అది భారీ బడ్జెట్ తో కూడినటువంటిదని కుర్చీలను మాత్రం మీ ఆర్థిక సహకారంతో అందిస్తే బాగుంటుందని తనకు సలహా ఇచ్చారన్నారు. అంగన్వాడీల సమస్య పరిష్కారం కోసం ముందుకు వచ్చిన చిన్న గారికి సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఏ సమస్య ఉన్నా నేరుగా తెలియజేయండి

ఆదివాసీల బిడ్డల భవిష్యత్తును తీర్చిదిద్దే అంగన్వాడీలకు ఏ సమస్య ఉన్నా తనకు నేరుగా తెలియజేయొచ్చని ప్రభుత్వ సహకారంతో పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఇన్చార్జి. పిల్లలకు మాత్రం మంచి భవిష్యత్తును ఇచ్చే బాధ్యతను తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం లక్ష్యం దిశగా పనిచేయాలని చిన్నారులకు పౌష్టికాహారం అందించడంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పెదబయలు ఎంపీపీ బోండా వర హేలమ్మ, మండల టిడిపి అధ్యక్షులు ఎస్ సుకుమారి, మాజీ ఎంపీపీ కొండయ్య, పెదబయలు ఎంపిటిసి బొంజు బాబు సర్పంచ్ రాజు, పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసు బాబు, టిడిపి నాయకులు మహేశ్వరరావు, సింహాచలం, శేషు, సిడిపిఓ వరహాలమ్మ, పెద బయలు మాజీ సర్పంచ్ మహదేవ్, టిడిపి నాయకులు బి దామోదర్‌లు పాల్గొన్నారు.

ప్లాంటీ పరీక్షను జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):- ఫ్లాంట్ (ప్రొంటేషన్ లిటరసీ, న్యూమరసీ - అసెస్మెంట్ టెస్ట్) పరీక్షను జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. ఫ్లాంట్ పరీక్షను మార్చి 23వ తేదిన నిర్వహించుకుగాను సంబంధితశాఖల అధికారులతో సోమవారం కలెక్టరు కార్యాలయంలో జిల్లా కలెక్టరు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ వయోజన విద్య శాఖ ఆధ్వర్యంలో ఉల్లాస్ అక్షరాస్యతా కార్యక్రమంలో బాగంగా, జిల్లాలో మహిళా స్వయంశక్తి సంఘాలలోగల నిరక్షరాస్యులైన మహిళలను అక్షరాస్యులను చేయుటకుగాను మొదటి దశలో బాగంగా 11900 మంది అభ్యాసకులను తమోదు చేసి, 1190 మంది అక్షరాస్యులతో అక్షరాస్యతా కేంద్రాలను ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసి వాలంటరీ టీచర్ల ద్వారా ఉల్లాస్ - అక్షరాస్యతా కేంద్రాలు నిర్వహించి చదువు నేర్పుట జరిగిందని, చదువునేర్చుకున్న అభ్యాసకులకు ఈ నెల 23వ తేదీన గ్రామంలో గల అంగన్ వాడి కేంద్రం లేదా పాఠశాలయందు ఫ్లాంట్ పరీక్ష నిర్వహించాలని తెలిపారు.అంగన్వాడి టీచరు లేదా సెకండరీ గ్రేడు టీచరు పరీక్షా నిర్వహకులుగా వ్యవహరించాలని పేర్కొన్నారు.వయోజన విద్యాశాఖ నుండి పరీక్ష పేపర్లు,సంబంధిత సామగ్రి అందజేయబడుతుందని, కావున జిల్లా మండల స్థాయిలో సంబంధిత శాఖలు సమన్వయం చేసుకొని ఫ్లాంటు పరీక్షను నిర్వహించి, సంబంధిత నివేదికను సమర్పించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో వయోజన విద్య ఉపసంచాలకులు ఎస్.ఎస్. వర్మ, నోడల్ అధికారి డి. చిన్నికృష్ణ, డి.ఆర్.డి.ఎ. ప్రాజెక్టు డైరెక్టరు కె.శచీదేవి, ఐ.సి.డి.ఎస్. పి.డి. కె.అనంతలక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా 10 పరీక్షలు

రావికమతం, (విశాఖ సమాచారమ్):- 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలో రావికమతం జడ్పీ హైస్కూలు, మరుపాక మోడల్ స్కూలు ,దొండపూడి జడ్పీహెచ్ స్కూలు, కొత్తకోట జడ్పీహెచ్ స్కూలు నుం పరీక్షా కేంద్రాలుగా ఎంపిక చేశారు. ఈ కేంద్రాలలో రెగ్యులర్ విద్యార్థులు 815 మంది ప్రైవేట్ విద్యార్థులు నలుగురు మొత్తం 819 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా రెగ్యులర్ విద్యార్థులు 807 గురు హాజరయ్యారు. ప్రైవేట్ విద్యార్థులు నలుగురు హాజరు కావలసి ఉండగా ఒకరు హాజరు కాలేదు. రెగ్యులర్ విద్యార్థులు 8 మంది ప్రైవేట్ విద్యార్థులు నలుగురు పరీక్షకు హాజరు కాలేదు. అని మండల విద్యాశాఖ అధికారి తలుపులు తెలియజేశారు.

పెనుగంచిప్రోలు ఘటనపై హోంమంత్రి సీరియస్



ఎన్టీఆర్ జిల్లా: పెనుగంచి ప్రోలులక్ష్మీ తిరుపతమ్మ తిరుజాలలో జరిగిన గొడవపై హోంమంత్రి వంగలపూడి అనిత) సీరియస్ అయ్యారు. వైఎస్సార్సీపీ కార్యకర్తలు పోలీసులపై రెచ్చిపోయి రాళ్లతో దాడిచేయడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటర్ పాకెట్లు, బాటిళ్లు, రాళ్లు విసిరిన ఘటనలో పోలీసులకు, భక్తులకు గాయాలయ్యాయి. ఈ దాడి ఘటనకు కారణమైన వారందరిపై కేసులు నమోదు చేయాలని విజయవాడ సీపీ రాజశేఖర్ బాబుకు హోంమంత్రి ఆదేశించారు. జగ్గయ్యపేట సీఐ వెంకటేశ్వర్లకు తీవ్రగాయాలవడంపై అతని పరిస్థితిపై ఆరా తీశారు. నందిగామ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలందించేలా చూడాలని ఆమె ఆదేశించారు. అదుపు చేసి రక్షించాలనుకున్న పోలీసులని చూడకుండా దాడికి దిగితే సహించబోమని హోంమంత్రి అనిత తీవ్ర స్థాయిలో హెచ్చరించారు.

మాడుగుల మసీదు కమిటీ అధ్యక్షుడిగా షేక్ మస్తాన్ నియామకం

వి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):- మాడుగుల మసీదు కమిటీ అధ్యక్షుడిగా మస్తాన్ నియంమితులైనట్లు మంగళవారం ప్రకటన ద్వారా తెలిపారు. మండల కేంద్రంలో గల జామియా మసీదు కమిటీ అధ్యక్ష పదవికి ఎందరో అభ్యర్థులు ఉండగా సోమవారం విశాఖ జిల్లా వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో జిల్లా అధికారి అహ్మద్ చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రం అందుకున్నట్లు షేక్ మస్తాన్ ప్రకటన ద్వారా తెలిపారు.రాష్ట్ర వొక్ఫ్ బోర్డ్ కార్యాలయం నుండి ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయని మస్తాన్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి సహకారంతో మాడుగుల జామియా మసీదు అభివృద్ధి మరియు స్థానిక ముస్లింల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. షేక్ మస్తాన్ కు పలువురు ముస్లిం సోదరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలి

జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ రాంకీ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):- ఉత్తరాంధ్రా ఇలవేల్పు అనకాపల్లి లో వెలసిన శ్రీ నూకంబిక అమ్మవారి దేవస్థానం కొత్త అమావాస్య జాతర పండుగను మాజీ మంత్రి , స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కూటమి ప్రభుత్వ పెద్దల సహకారంతో రాష్ట్ర పండుగ గా తీర్చిదిద్దిన విషయం మనందరికీ తెలిసినదే, ఈసందర్భంగా అధిక సంఖ్యలో అలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని కొణతాల రామకృష్ణ ఆదేశాల మేరకు అధికారులతో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భీమర శెట్టి రామ్మి ఆలయ పరిసర ప్రాంతాలలో పర్యటించి అధికారులకు పలు సూచనలు చేశారు. క్యూలైన్లు, త్రాగునీరు, ప్రసాదాల వితరణ, మరుగుదొడ్లు, కేశఖండన, పార్కింగ్, ఆలయ పరిసర ప్రాంతాలు పరిశుభ్రముగా ఉండాలని ఎప్పటికప్పుడు చెత్తా, చెదారం లేకుండా శుభ్రంగా ఉండాలని ఆయన తెలియజేశారు, ఎండలు తీవ్రత ఎక్కువగా ఉన్నందున క్యూ లైన్ లో ఉండే భక్తులకు త్రాగునీరు, మజ్జిగ, చిన్న పిల్లలకు పాలు ఎప్పటికప్పుడు పంపిణీ చేయాలని ఆయన ఆదేశించారు. నెల రోజులపాటు జరిగే కొత్త అమావాస్య జాతర మహోత్సవంలో ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అమ్మవారి దర్శనం చేసుకొని తిరిగి వెళ్లే విధంగా ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పండగ ప్రత్యేక అధికారిని కె. శశిభారాణి, ఆలయ సహాయ కమిషనర్ ఈవో వెంపలి రాంబాబు, డిఎస్పి త్రాసణి, సిఐలు టిఏ విజయ్ కుమార్, వెంకటనారాయణ, మున్సిపల్ విద్యుత్ అధికారులు, నూకాంబికా దేవస్థానం మాజీ వైర్మన్ పీలా నాగ (శ్రీను (గొల్లబాబు), జోగి నాయుడు , రవి, దూలం గోపీ, పీతెట్టి సుధ, జోగేంద్ర, కొదుకుల (శ్రీకాంత్, మారిశెట్టి శంకర్రావు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా సమాచారమ్

చైనాలో ఏం జరుగుతోంది?

కీలక సైనిక జనరల్ అరెస్ట్

ఇంటర్నెట్‌డెస్క్: చైనా సైన్యంలో అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు అత్యంత సన్నిహితమైన వుజియాన్ నాయకులు, జనరల్స్‌పై చర్యలు మొదలయ్యాయి. అత్యంత కీలకమైన సెంట్రల్ మిలిటరీ కమిషన్ వైస్ ఛైర్మన్ హి వైదాంగ్ అరెస్టయ్యారు. వాస్తవానికి ఈ కమిషన్‌కు చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ ఛైర్మన్. ఇటీవల కాలంలో చైనా కీలక పదవుల్లో ఉన్న వ్యక్తులను మార్చేస్తున్న క్రమంలో ఈ అరెస్టు జరగడం గమనార్హం. పీవుల్స్ లిబరేషన్ ఆర్మీలో సెంట్రల్ మిలిటరీ కమిషన్ వైస్ ఛైర్మన్ పదవి అత్యున్నతమైంది. ఈ అరెస్టుతో మరికొంతమంది కీలక నాయకులను కూడా అదుపులోకి తీసుకొన్నారు. వీరిలో పీఎల్‌ఏ జనరల్ లాజిస్టిక్స్ డిపార్ట్‌మెంట్ మాజీ మంత్రి లూహో కేషిని కూడా కస్టడీలోకి తీసుకొన్నట్లు తెలుస్తోంది.

లూహో కేషి అరెస్టు కూడా అత్యంత కీలకమైంది. అతడు నాన్‌జింగ్ మిలిటరీ రీజియన్‌లో జనరల్ లాజిస్టిక్స్‌లో అధిపతిగా పనిచేశారు. దీంతోపాటు సైనిక బడ్జెట్, వనరుల కేటాయింపులు, రక్షణ పరిశ్రమలపై అతడి ప్రభావం ఉంది. సెంట్రల్ మిలిటరీ కమిషన్ వైస్ ఛైర్మన్ హి వైదాంగ్ సెక్రటరీ అత్యంత కీలకమైన సైనిక సమాచారం లీక్ చేశారనే ఆరోపణలపై దర్యాప్తును ఎదుర్కొంటున్నారు. ఇక వెస్ట్రన్ థియేటర్ కమాండ్ డిప్యూటీ కమాండర్, వుజియాన్‌లో పనిచేసే చాలామంది జనరల్స్‌ను కూడా అదుపులోకి తీసుకొన్నట్లు తెలుస్తోంది.

నేవీలో తూర్పు థియేటర్ కమాండర్, సెంట్రల్ మిలిటరీ కమిషన్ సైన్స్ అండ్ టెక్నాలజీ డిప్యూటీ డైరెక్టర్, డైరెక్టర్ ఆఫ్ మిలిటరీ అఫైర్స్ స్థానాలను కూడా జిన్‌పింగ్ సర్కార్ ప్రక్షాళన చేసింది. ఈ అరెస్టులను ఆ దేశ రక్షణశాఖ (ధ్రువీకరించాల్సి ఉంది.

వుజియాన్ ఫ్యాక్షన్‌కు చెందిన మరికొందరు సీనియర్ జనరల్స్‌ను కూడా అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు. వాస్తవానికి ఈ ఫ్యాక్షన్ అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు అత్యంత సన్నిహితమైందిగా భావిస్తారు. కానీ, అధ్యక్షుడే వారిని స్వయంగా అణచివేస్తున్నారా..? లేదా సైన్యంలో తనకు వ్యతిరేకంగా గళం వినిపిస్తున్నవారిని అణచివేసే క్రమంలో చర్యలు తీసుకొన్నారో తెలియాల్సి ఉంది. ఇక చైనాలో గతేడాది కూడా మియాంవో లి అనే ఉన్నతస్థాయి సైనిక అధికారిని అరెస్టు చేశారు. ఆయన నాడు పొలిటికల్ వర్క్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్‌గా ఉన్నారు. అంతకుముందు చైనా రక్షణ మంత్రిని అరెస్టు చేశారు.

భారీ లాభాల్లో సూచీలు

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలకు తోడు దేశీయంగా ఫైనాన్షియల్, మెటల్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు సూచీలకు కలిసొచ్చింది. దీంతో వరుసగా రెండోరోజూ సూచీలు లాభపడ్డాయి. సెన్సెక్స్ ఇంట్రాడేలో 1200 పాయింట్లు మేర లాభపడగా.. నిఫ్టీ 22,800 ఎగువన ముగిసింది. అన్ని రంగాల షేర్లు లాభాల్లో ముగిశాయి. మదుపర్ల సంపదగా భావించే బీఎస్‌లో నమోదిత కంపెనీల మొత్తం విలువ ఒక్క సెషన్‌లో రూ.6.85 లక్షల కోట్లు పెరిగి రూ.400.03 లక్షల కోట్లకు చేరింది.

సెన్సెక్స్ ఉదయం 74,608.66 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 74,169.95) లాభాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 75,385.76 గరిష్ఠాన్ని తాకింది. చివరికి 1131.31 పాయింట్లు లాభపడి 75,301.26 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 325.55 పాయింట్ల లాభంతో 22,834.30 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 27 బలపడి 86.54గా ఉంది.

సెన్సెక్స్ 30 సూచీలో జొమాటో, ఐసీఐసీఐ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటార్స్, ఎల్‌అండ్‌టీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, భారతీ ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్ నష్టాలు చవిచూశాయి. అతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 72.11 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు ధర 3034 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

కారణాలు ఇవే..

నిన్నటి అమెరికా మార్కెట్లతో పాటు, నేడు ఆసియా మార్కెట్లలో ర్యాలీ కారణంగా దేశీయ స్టాక్ మార్కెట్లలోనూ అది ప్రతిబింబించింది. చైనా ఆర్థిపన చర్యల కారణంగా హాంకాంగ్ హాంగ్‌సెంగ్ 2 శాతం మేర లాభంతో మూడేళ్ల గరిష్ఠానికి చేరింది.

అమెరికాతో కొనసాగుతున్న వాణిజ్య యుద్ధాల నేపథ్యంలో చైనా తీసుకున్న ఉద్దీపన చర్యలకు దీనిది. వినియోగాన్ని పెంచేందుకు అక్కడి ప్రభుత్వం కృషి చేస్తోంది. దీంతో ఆ దేశం నుంచి మెటల్‌కు డిమాండ్ పెరుగుతుందనే అంచనాలతో ఆ రంగ స్టాక్స్ లాభపడ్డాయి.

వాణిజ్య యుద్ధభయాలతో చాలాకాలంగా మార్కెట్లు సమ్మెల్లోనే ట్రేడయ్యాయి. వరుస సమ్మెల నేపథ్యంలో చాలా కంపెనీల స్టాక్స్ ఆకర్షణీయంగా ఉన్నాయని విశ్లేషకులు తమ అభిప్రాయాలు వ్యక్తంచేయడం మార్కెట్‌కు కలిసొచ్చింది.

భారత వాణిజ్యలోటు మూడున్నర ఏళ్ల కనిష్ఠానికి దిగడం మార్కెట్‌కు సెంటిమెంట్‌ను బలపరిచింది. 2025 ఆర్థిక సంవత్సరంలో క్యూ3లో జీడీపీ వృద్ధి 6.2 శాతంగా నమోదు కావడం, పారిశ్రామిక ఉత్పత్తి (%×ర్యా%)లో 5.1 శాతం పెరుగుదల, స్థూల పన్ను వసూళ్లలో 16 శాతం పెరుగుదల, రిటైల్ ద్రవ్యోల్బణం 3.6 శాతానికి తగ్గడం సానుకూల అంశాలు మార్కెట్ ర్యాలీకి కారణమని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

పరుగుల 'చిరు'త.. వైభవ్ సూర్యవంశీ

ఈ ఐపీఎల్ సీజన్‌లో అందరి కళ్లూ రాజస్థాన్ రాయల్స్ జట్టు సభ్యుడైన ఓ టీనేజ్ క్రికెటర్ మీదే ఉన్నాయి. అతడే 13 ఏళ్ల వయసున్న వైభవ్ సూర్యవంశీ. ఐపీఎల్ మెగా వేలంలో ఈ క్రీడాకారుణ్ని రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యం రూ.1.10 కోట్లకు కొనుగోలు చేసింది.

ఐపీఎల్ యువ క్రీడాకారుల కారా?నా! ఎంతోమంది యువ క్రికెటర్లను ప్రపంచానికి పరిచయం చేసిన వేదిక. ఈ సీజన్‌లో అందరి కళ్లూ రాజస్థాన్ రాయల్స్ టీమ్ సభ్యుడైన ఓ టీనేజ్ క్రికెటర్ మీద ఉన్నాయి. అతడే 13 ఏళ్ల వయసున్న వైభవ్ సూర్యవంశీ. అండర్-19, దేశవాళీ మ్యాచుల్లో ఇప్పటికే తన దూకుడైన బ్యాటింగ్ శైలితో పరుగుల 'చిరు'తగా క్రీడాభిమానుల దృష్టిని ఆకర్షించాడు. ఐపీఎల్ మెగా వేలంలో ఈ టీనేజర్‌ను రాజస్థాన్ రాయల్స్ ఏకంగా రూ.1.10 కోట్లకు కొనుగోలు చేసింది.

క్రికెట్‌లో ఓనమాలు దిద్దించిన నాన్న

వైభవ్ స్వగ్రామం బిహార్‌లోని తాజ్‌పూర్ గ్రామం. తనకు నాలుగేళ్ల వయసున్నప్పుడు తొలిసారి బ్యాట్ పట్టుకున్నాడు. తొమ్మిదేళ్ల వయసు నుంచి ప్రొఫెషనల్ క్రికెట్ ఆడటం ప్రారంభించాడు. వైభవ్‌కు మొదట క్రికెట్‌లో వాళ్ల నాన్న సంజీవ్ సూర్యవంశీనే ఓనమాలు దిద్దించాడు. కుమారుడి కల నెరవేరడం కోసం తనకున్న పొలాన్ని కూడా అమ్మేశాడు. వైభవ్ కూడా అంకిత భావంతో క్రికెట్‌లో రాణిస్తూ వాళ్ల నాన్న తన మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముందుకుసాగుతున్నాడు.

సాగనైన షాట్లు సొంతం!

వైభవ్ లెఫ్ట్‌హ్యాండ్ బ్యాటింగ్‌తో పవర్‌ఫుల్ హిట్టర్‌గా పరుగుల వరద పారిస్తున్నాడు. పృథ్వీషా, శిఖర్ ధావన్‌ను తలపించేలా ఇతడి బ్యాటింగ్ శైలి ఉంటుంది. స్క్వేర్ డ్రైవ్, డీప్ మిడ్-వికెట్‌పై పుల్, క్లాసిక్ కవర్ డ్రైవ్ వంటి షాట్లు ఇతడి అమ్ములపొదిలో అస్త్రాలుగా ఉన్నాయి. ఆస్ట్రేలియా- 19 టీమ్ మీద టెస్టులో 62 బంతుల్లోనే 104 పరుగులు సాధించాడు. ఆ విభాగంలో రెండో అతివేగవంతమైన టెస్ట్ సెంచరీ బాదిన యువ క్రికెటర్‌గా రికార్డు సాధించాడు. విజయ్ హజారే ట్రోఫీ 2024లో 42 బంతుల్లోనే 71 పరుగులు సాధించాడు. ఈ మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శనతో భారత్ తరఫున అతి పిన్నవయసులో లిస్ట్ ఎ క్రికెట్‌లో అర్ధశతకం బాదిన క్రికెటర్‌గా రికార్డు తన సొంతం చేసుకున్నాడు. వైభవ్‌కు బౌలింగ్ చేసే నైపుణ్యమూ ఉంది. లెఫ్ట్ ఆర్మ్ లెగ్ స్పిన్ వేయగలడు.

సచిన్, యువరాజ్ సింగ్ రికార్డు బ్రేక్...

వైభవ్ సూర్యవంశీ కేవలం 12 ఏళ్ల వయసులో బిహార్ తరఫున రంజీల్లో అరంగేట్రం చేశాడు. దేశవాళీ ఫస్ట్-క్లాస్ టోర్నమెంట్‌లో అతిపిన్న వయస్సులైన అరంగేట్ర ఆటగాళ్ల జాబితాలో సచిన్ తెందుల్కర్, యువరాజ్ సింగ్ రికార్డులు బ్రేక్ చేసి వార్తల్లో నిలిచాడు. 2024లో ముంబయి, ఛత్తీస్‌గఢ్‌తో జరిగిన రెండు ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌ల్లో 31 పరుగులు చేశాడు. రంజీ ట్రోఫీలో అరంగేట్రం చేసిన తొలి ముంబై, సూర్యవంశీ ఇండియా బి అండర్-19 జట్టు తరఫున క్వాడ్రాంగులర్ అండర్-19 సిరీస్‌లో ఆడాడు. అక్కడ ఆరు ఇన్నింగ్స్‌లో 177 పరుగులు సాధించాడు. వాటిలో రెండు అర్ధశతకాలున్నాయి. అలాగే వినూ మన్కడ్ ట్రోఫీలోనూ చక్కగా రాణించాడు. అయిదు మ్యాచుల్లో 78.60 సగటుతో 393 రన్స్ చేశాడు. అత్యధిక పరుగులు సాధించిన ఆటగాళ్ల జాబితాలో ఎనిమిదో స్థానంలో నిలిచాడు.

రాజస్థాన్ రాయల్స్ దూరదృష్టి...

యశస్వి జైస్వాల్, సంజుశాంసన్ లాంటి అద్భుత ఓపెనర్లు, అనుభవజ్ఞులైన మిడిలార్డర్ ఉన్న రాజస్థాన్ రాయల్స్ టీమ్‌లో వైభవ్‌కు ఈ సీజన్‌లో వెంటనే ఆడే అవకాశం రాకపోవచ్చు. ఇప్పటికిప్పుడు ప్లేయింగ్ ఎ లెవన్‌లో చోటు దక్కకున్నా... రానున్న రోజుల్లో వైభవ్‌కు బ్యాటింగ్ చేసే అవకాశం రావొచ్చు. వైభవ్‌లాంటి దూకుడైన, అద్భుతమైన ప్లేయర్‌ను రాజస్థాన్ రాయల్స్ చాలా ముందుచూపుతో భవిష్యత్ అవసరాల దృష్ట్యా వేలంలో దక్కించుకుంది అని చెప్పుకోవచ్చు. ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ పర్యవేక్షణలో ఈ టీనేజర్ మరింత నైపుణ్యాన్ని సాధించి, తన టెక్నిక్‌ను ఇంకా మెరుగుపర్చుకుని మేటి క్రికెటర్‌గా ఎదిగే అద్భుత అవకాశం ఉంది. ఇది తన క్రీడా భవిష్యత్తుకు ఎంతో మేలు చేస్తుంది. వైభవ్ సూర్యవంశీ ఇప్పటికే దేశవాళీ క్రికెట్‌లో దుమ్మురేపుతున్నాడు. అండర్ -19లోనూ తనేంటో నిరూపించుకున్నాడు. బ్యాటింగ్‌లో నిలకడగా ఇదే ఫామ్, దూకుడు కొనసాగిస్తే రానున్న రోజుల్లో టీమ్‌ఇండియాలో సంచలన బ్యాటర్‌గా ఎదిగే అవకాశం ఉంది.

అది ఎలా సాధ్యమో ధోనీ చేసి చూపిస్తున్నాడు

- హర్భజన్ సింగ్

ఇంటర్నెట్ డెస్క్: భారత మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ (అంతర్జాతీయ క్రికెట్‌లో అన్ని ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించి ఐపీఎల్‌లో మాత్రం కొనసాగుతున్న విషయం తెలిసిందే. 43 ఏళ్ల వయసులోనూ అతను ఫిట్‌నెస్‌ను కాపాడుకుంటూ ఐపీఎల్ ద్వారా అభిమానులను అలరిస్తున్నాడు. మార్చి 22 నుంచి ప్రారంభం కానున్న ఐపీఎల్ 2025 సీజన్‌లోనూ ధోనీ ఆడుతున్నాడు. మహీ ఫిబ్రవరిలోనే చెన్నైకి చేరుకొని రెగ్యులర్‌గా ప్రాక్టీస్ చేస్తున్నాడు. ఇటీవల భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ ధోనీ ఓ వివాహ వేడుకలో కలుసుకున్నారు. సీఎస్కే మాజీ సారథితో జరిగిన సంభాషణను తాజాగా హర్భజన్ వివరించాడు.

'నేను ధోనీని ఇటీవల మా స్నేహితుడి కుమార్తె వివాహ వేడుకలో కలిశాను. చాలా ఫిట్‌గా, దృఢంగా కనిపించాడు. 'ఈ వయసులో ఏం చేస్తున్నావు (ఫిట్‌నెస్‌ను ఉద్దేశించి), కష్టమే కదా' అని అడిగాను. 'అవును.. ఈ ఫిట్‌నెస్‌ను కాపాడుకోవడం కష్టమే. కానీ, నేను చేయాలనుకుంటున్నది ఇదే. నేను దానిలో ఆనందాన్ని పొందుతాను. ఫిట్‌గా ఉంటూ అదాలనుకుంటున్నాను' అని చెప్పాడు. ఏదాది పొడవునా ఎలాంటి క్రికెట్ ఆడకుండా ఫిట్‌నెస్‌ను కాపాడుకోవడం అనేది చాలా కష్టం. కానీ, అది ఎలా సాధ్యమో ధోనీ చేసి చూపిస్తున్నాడు. అతను ఇతరుల కంటే మెరుగ్గా ఏదో చేస్తున్నాడు. ధోనీ నామమాత్రంగా జట్టు లో కొనసాగడం లేదు. తన బ్యాటింగ్‌తో బౌలర్లందరిపై ఆధిపత్యం చెలాయిస్తున్నాడు. ఒకట్రెండు నెలలుగా అతను ప్రాక్టీస్ చేస్తున్నాడు. ఎన్ని ఎక్కువ బంతులు ఆడితే ఆ స్థాయిలో నిక్కర్లు వస్తాయి. ధోనీ చెన్నైలో ప్రతిరోజూ 2-3 గంటలు బ్యాటింగ్ చేస్తాడు. ఈ వయసులో కూడా గ్రౌండ్‌కి మొదటగా వచ్చి అందరికంటే చివరగా వెళ్లే వ్యక్తి ధోనీయే. అదే అతనికి ఇతరులకు ఉన్న తేడా' అని హర్భజన్ తెలిపాడు. వికెట్‌కీపింగ్‌లోనూ ధోనీని మించినవారిని తాను చూడలేదని భజ్జీ అన్నాడు.

కేకేఆర్‌కు కెప్టెన్‌గా ఉండటం గర్వకారణం

ఆ సవాల్‌కు సిద్ధం: అజింక్య రహానె

ఇంటర్నెట్ డెస్క్: ఐపీఎల్ 2025 లో కోల్‌కతా నైట్‌రైడర్స్ డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతోంది. గత సీజన్‌లో శ్రేయస్ అయ్యర్ నాయకత్వంలో టైటిల్ సాధించిన కోల్‌కతా.. గత మెగా వేలంలో శ్రేయస్‌ను రిటైన్ చేసుకోలేదు. రూ.1.50 కోట్లకు దక్కించుకున్న సీనియర్ ఆటగాడు అజింక్య రహానె కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించింది. గతంలో రహానెకు కేకేఆర్ తరఫున ఆడిన అనుభవం ఉంది. తనకు సారథ్య బాధ్యతలు అప్పగించడంపై రహానె సంతోషం వ్యక్తంచేశాడు. కేకేఆర్‌కు కెప్టెన్‌గా ఉండటం తనకు గర్వకారణమని పేర్కొన్నాడు. టైటిల్ నిలబెట్టుకోవడం సవాల్‌తో కూడుకున్నదని, ఆ సవాలుకు తాము సిద్ధంగా ఉన్నట్లు కేకేఆర్ కెప్టెన్ తెలిపాడు.

'ఈ అద్భుతమైన ఫ్రాంఛైజీకి కెప్టెన్‌గా ఉండటం నాకు గర్వంగా ఉంది. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మేనేజ్‌మెంట్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. కెప్టెన్సీ అనేది సవాలుతో కూడుకున్నది. మేం గత సీజన్‌లో టైటిల్ సాధించాం. దాన్ని నేనెప్పుడూ సాధారణ విషయంగానే చూస్తా. చంద్రకాంత్ సర్ (హెడ్ కోచ్) ముంబయి కోచ్‌గా ఉన్నప్పుడు కలిసి పనిచేశాం. ఆయన ఎలాంటి పద్ధతులు పాటిస్తాడో నాకు తెలుసు. చాలా క్రమశిక్షణతో, ఫోకస్‌తో ఉంటాడు. ప్రతిఒక్కరి నుంచి ఉత్తమ ప్రదర్శన ఎలా రాబట్టాలో ఆయనకు తెలుసు. మా ఆటగాళ్లతో నాకు మంచి కమ్యూనికేషన్ ఉంది. మైదానంలో తమ భావాలను వ్యక్తీకరించడానికి వారికి స్వేచ్ఛనిస్తా. అందరినీ అర్థం చేసుకునేందుకు ప్రయత్నిస్తా. మళ్లీ టైటిల్‌ను కాపాడుకోవడం సవాలుతో కూడుకున్నదే. కానీ, మళ్లీ విజేతగా నిలిచేలా మేం ఆడతాం. ఈ సీజన్‌లో మేం కచ్చితంగా ఉత్తమంగా రాణిస్తాం' అని రహానె వివరించాడు. ఐపీఎల్ 2025 సీజన్ మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. ఈడెన్ గార్డెన్స్‌లో జరిగే ఆరంభ పోరులో కోల్‌కతా, బెంగళూరు జట్లు తలపడనున్నాయి.

శ్రీ దత్తాత్రేయస్వామి మందిరము

మొగిలిచెర్ల - నెల్లూరు జిల్లా -523114



దత్తదీక్ష మాలాధారణ (మండలదీక్ష)

మార్చినెల 21 ,22 & 23 వతేదీలలో

శ్రీదత్తాత్రేయస్వామి మందిరము వద్ద ఇవ్వబడును .

అర్ధమండల దీక్ష ఏప్రిల్‌నెల 11 ,12 & 13 వతేదీలో ఇవ్వబడును .

శ్రీదత్తాత్రేయస్వామి వారి ఆరాధన మహోత్సవం / దీక్షావిరమణ

మేనెల 04 వతేది ఆదివారం నిర్వహింపబడును .

గమనిక : - దత్తదీక్షాకాలం మొత్తం (41 రోజులు పాటు) దత్త దీక్షాధారులకు మందిరము వద్ద మధ్యాహ్నం మరియు రాత్రికి ఉచిత భిక్ష ఏర్పాటు కలదు .

దీక్షస్వీకరణ మాలలు శ్రీస్వామి వారి మందిరమువద్ద కూడా లభించును .

పూర్తివివరములకు : 99089 73699 - 91828 82632

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, For advertisements (Raghunath) : 7013785256, Arilova (D.Venkatesh) : 94937 77390.
Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Anakapalli (M.Krishna Rao) : 63023 75539, Chintapalli (Srinivas) : 94923 40861.
Bheemunipatnam (B.Appalareddy) : 98662 78981, Srikakulam (Ramarao) : 70321 98574, Pithaapuram (staalin) : 94912 23264,

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.